విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక






హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 206 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | జనవరి 2025 | వెల : రూ 10/-




## మండలానికో ఊరంటే ఏడాదైనా పూర్తి కావు

- ప్రజలకిచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్

హైదరాబాద్

మండలానికో ఊరు పేరిట ప్రభుత్వ పథకాలను అమలు చేయడం ప్రజలను మోసం చేయడమేననీ, ఈ రీతిన అమలు జరిపితే 60 ఏండ్లైనా పూర్తికావని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు ఎక్స్ వేదికగా విమర్శించారు. ప్రజలకిచ్చిన హామీలను వెంటనే -మిగతా 3 లో



# ఢిల్లీలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

- ప్రత్యేక అతిథిగా ఇండోనేషియా ప్రెసిడెంట్
- కనుల పండువగా సాగిన కళా ప్రదర్శనలు
- ఆకట్టుకున్న పలు రాష్ట్రాల శకటాలు
- ఒక్కో రాష్ట్రం నుంచి ఒక్కో థీ మ్ తో ఏర్పాటు
- రాష్ట్రపతి, ఇండోనేషియా ప్రెసిడెంట్ ను స్వాగతించిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ,

దేశవ్యాప్తంగా రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. 'స్వర్ణిమ్ భారత్, విరాసత్ ఔర్ వికాస్' అనే థీమ్‌తో పలు శకటాలను రూపొందించారు. ఈ వేడుకల్లో బ్రహ్మోస్, ఆకాశ్ క్షిపణులతోపాటు పినపాక మల్టీ బ్యారెల్ రాకెట్ లాంఛర్‌లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. -మిగతా 3 లో



## రోల్‌మోడల్‌గా తెలంగాణ

- అభివృద్ధి, సంక్షేమంలో పరుగులు
- 27 రోజుల్లో రూ.2 లక్షల రుణమాఫీ
- మహిళా సాధికారతకు సర్కార్ పెద్దపీట
- రాజ్యాంగ సమాఖ్య స్ఫూర్తితో ముందుకు
- గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

హైదరాబాద్

"తెలంగాణ దేశానికి రోల్‌మోడల్‌గా నిలుస్తున్నది. ఏడాది కాలంలోనే అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజాప్రభుత్వం పరుగులు పెట్టిస్తున్నది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం వెన్నెముకగా -మిగతా 3 లో




## పాలమూరును ఎండబెట్టింది నువ్వు కాదా..?

- పథకాలు ఇవ్వాలంటే దరఖాస్తులు అవసరమా?
- కలెక్టర్లతో తమ్ముడికి సలాం కొట్టిస్తున్నావ్ :
- సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు ఆగ్రహం

గజ్వేల్

పాలమూరు జిల్లా ఎండిపోవడానికి సీఎం రేవంత్ రెడ్డి, మారిన పార్టీల ప్రభుత్వాలే కారణమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. 'కేసీఆర్ హయాంలో పాలమూరు ఎండిపోయిందని' సీఎం రేవంత్ రెడ్డి కొస్గి మండలం చంద్రవంకలో చేసిన వ్యాఖ్యలపై హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. -మిగతా 3 లో



## హుస్సేన్‌సాగర్‌లో అగ్ని ప్రమాదం

- రెండు బోట్లలో చెలరేగిన మంటలు..
- 'భారతమాత ఫౌండేషన్' మహా హారతి కార్యక్రమంలో బాణసంచా పేలి ఘటన

హైదరాబాద్

హైదరాబాద్ హుస్సేన్ సాగర్‌లో రెండు బోట్లలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. బాణసంచా పేలి రెండు పడవల్లో మంటలు చెలరేగి దగ్ధమయ్యాయి. వివరాల్లోకి వెళితే.. ఆదివారం గణతంత్ర దినోత్సవం -మిగతా3 లో

# వ్యవసాయాన్ని పండుగగా మార్చాం

### సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రజలకు అంకితం

- పరిశ్రమలు వస్తుంటే బీఆర్ఎస్ కండ్లు మండుతున్నాయి
- విద్యా ఉద్యోగాల్లో రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలబెడతాం
- కాంగ్రెస్ మాట ఇస్తే.. ఎప్పటికీ వెనక్కి తగ్గదు ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి
- ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డుల పథకాలు ప్రారంభం



మహబూబ్‌నగర్

దేశ ప్రజల చూపు తెలంగాణ వైపు మళ్లేలా పథకాలను ప్రారంభించి సంక్షేమంలో అగ్రభాగాన నిలిచామని, ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి నిరంతరం కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా నారాయణపేట జిల్లా -మిగతా 3 లో



## 100వ ప్రయోగానికి ఇస్రో సిద్ధం..!

-ప్రయోగ వేదికపైకి జీఎస్ఎల్‌వీ 15ఎఫ్ రాకెట్..!

హైదరాబాద్

భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ మరో మైలు రాయికి చేరుకునేందుకు సిద్ధమైంది. జనవరి 29న శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి వందో ప్రయోగం చేపట్టనున్నది. జీఎస్ఎల్వీ-ఎఫ్15 -మిగతా 3లో

## జూలై తర్వాత జరిగిన ఆక్రమణలపై దృష్టి


- ఇప్పటి వరకు వంద ఫిర్యాదులపై క్షేత్రస్థాయి పరిశీలన
- గూగుల్ మ్యాప్‌లు, సర్వేఆఫ్ ఇండియా సహకారంతో ఆక్రమణల గుర్తింపు
- త్వరలోనే కూల్చివేతలుంటాయంటున్న హైడ్రా బృందం

హైదరాబాద్

ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న చెరువులలో కబ్జాలను తేల్చాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అధికారులను ఆదేశించారు. జూలై 2024లో హైడ్రా ఏర్పాటు తర్వాత చెరువుల్లో ఆక్రమణలను మొదట గుర్తించి ఆ తర్వాత పాత వాటిపై దృష్టి పెడదామంటూ హైడ్రా -మిగతా 3 లో



# గూగుల్ క్రోమ్ యూజర్లకు కేంద్రం హెచ్చరిక




**న్యూఢిల్లీ,**
గూగుల్ క్రోమ్ ఇంజిన్ వాడుతున్న మాక్ యూజర్లకు కేంద్ర ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. గూగుల్ క్రోమ్‌లో రెండు తీవ్రస్థాయి లోపాలు ఉన్నాయని, అవి హ్యాకర్లకు అవకాశంగా మారే ప్రమాదం ఉందని కేంద్ర ప్రభుత్వంలో నడిచే కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్(సీఈఆర్‌టీ) ఆదివారం పేర్కొంది. పీసీలు, ల్యాప్‌టాప్ విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్ యూజర్లతోపాటు మాక్ యూజర్లు కూడా అప్రమత్తంగా ఉండాలని సీఈఆర్‌టీ సూచించింది. స్మార్ట్ ఫోన్ యూజర్లకు దాంతో పెద్దగా నష్టం ఉండకపోవచ్చని తెలిపింది. గూగుల్ క్రోమ్‌లోని లోపాలతో ఆయా కంప్యూటర్లు హ్యాకర్ల బారినపడే ప్రమాదం ఉంటుందని, దాంతో సమాచారాన్ని తస్కరించే అవకాశాలుంటాయని హెచ్చరించింది. హ్యాకర్ల నుంచి తప్పించుకునేందుకు యూజర్లు తప్పనిసరిగా గూగుల్ క్రోమ్‌ని అప్‌డేట్ చేయాలని సూచించింది.

# దక్షిణ కొరియా అధ్యక్షుడిపై నేరాభియోగాలు



**సియోల్**
అభిశంసనకు గురైన దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌పై నేరాభియోగాలను ఆదివారం ప్రాసిక్యూటర్లు నమోదు చేశారు. గత ఏడాది డిసెంబరు 3న 6 గంటలపాటు ఆయన దేశంలో మార్షల్ లా విధించి, తిరుగుబాటుకు పాల్పడినట్లు ఈ కేసులో పేర్కొన్నారు. ఈ నేరారోపణలు రుజువైతే ఆయనకు మరణ శిక్ష లేదా యావజ్జీవ కారాగారవాస శిక్ష పడవచ్చు. మార్షల్ లా విధించిన తర్వాత యూన్‌ను పార్లమెంటు అభిశంసించింది. ఆ తర్వాత ఆయనను అరెస్ట్ చేశారు. ఆయనను తిరిగి దేశాధ్యక్షునిగా పునరుద్ధరించాలా? లేక డిస్మిస్ చేయాలా? అనే అంశాన్ని రాజ్యాంగ న్యాయస్థానం పరిశీలిస్తున్నది. మరోవైపు క్రిమినల్ జ్యుడిషియల్ ప్రొసీడింగ్స్ కొనసాగుతున్నాయి. అయితే పరిపాలనలో భాగంగానే తాను చట్టబద్ధంగా మార్షల్ లా విధించానని యూన్ తెలిపారు.

# తెలంగాణ హైకోర్టులో ఘనంగా 76 వ గణతంత్ర వేడుకలు.



**ప్రజా స్వేచ్ఛ**
పొన్నం అశోక్ గౌడ్ గారు, లీగల్ సెల్ - టీపీసీసీ చైర్మన్, 2025 జనవరి 26న తెలంగాణ హైకోర్టులో నిర్వహించిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ముఖ్యమైన పాల్గొనేవారిలో మోమిన్ రోషన్ జమీర్, తిరుపతి వర్మ, నరేందర్, రాపర్తి వెంకటేష్, అభిలాష్ అశ్రిత్, బాలాజీ, హరీందర్ సింగ్, వేను గోపాల్ గౌడ్, పి. గణేష్, ఎస్.ఎమ్.ఆర్. హష్మి, ఖాజా నసీర్ ఉద్దీన్, శిల్పా, సాహితి, మంజుల, సయ్యద్ సైఫుల్లా, షుజాత్, అదామ్, ఓమర్, ఇర్ఫాన్ మరియు ఇతర అడ్వకేట్లు, లీగల్ సెల్ సభ్యులు ఉన్నారు.


తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

# తట్టి అన్నారం గవర్నమెంట్ స్కూల్లో ఘనంగా 76వ గణతంత్ర వేడుకలు



**ప్రజాస్వచ్చా- తట్టి అన్నారం**
భారతదేశ 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా 30 అన్నారం గవర్నమెంట్ స్కూల్లో జరిగిన జెండా వందన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి త్రివర్ణ పథకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భముగా తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి గారు మాట్లాడుతూ దేశంలో అన్ని వర్గాల జాతి ప్రజలు దేశంలో పెద్ద పండుగ లాగా జరుపుకునేవి రండి ఒకటి స్వాతంత్ర దినోత్సవం, రెండవది గణతంత్ర దినోత్సవం మనీ మాట్లాడుతూ వాటి ప్రాముఖ్యతలు ఈనాటి తరాలకు తెలియపరచుటకు వాటిని రక్షించుటకు కొరకు ఈనాటి యువతరం ఆదర్శంగా ఉండి సమాజంలో ఒక బాధ్యత వహించాలని కోరారు. భారతదేశ మొట్టమొదటి 0 ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు దురదృష్టితో దేశం కోసం ప్రజల కోసం సమ సమాజ నిర్మాణ కోసం అట్టడుగు స్థాయి బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం స్వాతంత్ర పరిరక్షణ కోసం దేశం మూడు పువ్వులు ఆరుకాయలుగా విరజిల్లుటకు ప్రజల కోసం ప్రజా హక్కుల కోసం ఎలాంటి





విఘాతం 00 ఏర్పడకుండా ప్రజా పరిపాలన రాజ్యాంగానికి లోబడి చక్కటి పరిపాల అందించాలని అందుకోసం పటిష్ట పునాదిని పూజ్యం బాపూజీ గాంధీ మహాత్ముడి సూచనలతో బాబు సాహెబ్ అంబేద్కర్ అధ్యక్షతన మేధావులతో జంబు కమిటీని ఏర్పాటు చేసి ప్రపంచం మొత్తం కలియు తిరిగి ప్రజా హక్కులు, ప్రజా పరిపాలనలు భారతదేశంలో అమలుపరచుటకు మంచి వాటిని గుర్తించి మన రాజ్యాంగాన్ని చెరించమని ఏర్పాటు చేయడం వలన ఈనాడు మన భారతదేశం ప్రపంచంలో మంచి ప్రజాస్వామ్య దేశంగా అభివృద్ధి పథంలో వేగంగా దూసుకుపోతుందని కొనియాడారు ఈ కార్యక్రమంలో వేణుగోపాల్ రెడ్డి గారు, తట్టి అన్నారం హెడ్మాస్టర్ మరియు టీచర్స్ ఆర్కె నగర్ కౌన్సిలర్ కోటేశ్వరరావు , దాము గారు, ఇతర పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఘనంగా 76 వ గణతంత్ర వేడుకలు.



**నాగోల్ ప్రజా స్వేచ్ఛ**
నాగోల్ బేకర్స్ సూపర్ మార్ట్ పై అంతస్తు లో గల డైమండ్ గ్రీన్ సిటీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కార్యాలయంలో జాతీయ పతాకం ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది ఇట్టి గణతంత్ర దినోత్సవ సంబరాల లో కాలనీవాసులు మిత్రులు కస్టమర్స్ లీడర్స్ డైరెక్టర్స్ అసోసియేట్స్ మెంబర్స్ పాల్గొన్నారు ఇందులో మన ఎండి బాబు రామ్ నాయక్ గారు గారు మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు జనవరి 26వ తారీకు 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శు భాకాంక్షలు తెలియజేస్తూ తను మాట్లాడుతూ మా సంస్థ ద్వారా ప్రతి ఒక్కరూ నిరుద్యోగ సమస్య నుండి విముక్తి కావాలని మా సంస్థ ద్వారా ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పిస్తానని ప్రతి ఒక్కరి కుటుంబం నిరుపేద సమస్య లేకుండా ప్రతి ఒక్కరు డబ్బులు సంపాదించుకుని బాగుగా బ్రతకాలని మా సంస్థకు విచ్చేసి మీ యొక్క ఆర్థిక అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందుకోగలరని మా సంస్థ మీకు ఎన్నో విధాలుగా తోడ్పడగలదని తన మాటల్లో సహాయ సహకారాలు అందజేస్తానని ప్రతి ఒక్కరి అభివృద్ధి కి నేను తోడ్పడతానని లక్ష మందికి నిరుద్యోగ సమస్య నుండి విముక్తి కల్పిస్తానని తన మాటగా అందరికీ క్లారిటీ ఇచ్చారు ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి రిటైర్డ్ జడ్జి తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి కాంగ్రెస్ అధికార ప్రజాపతినిధి గారు తరిగొప్పుల అమరేందర్ ప్రజా ప్రతినిధి టిపిసిసి లీగల్ సెల్ హ్యూమన్ రైట్స్ ఆర్ టి ఐ డిపార్ట్మెంట్ స్టేట్ కన్వీనర్ గారు రవిరాజు బ్రదర్స్ ప్రాజెక్ట్ డైరెక్టర్స్ వనం రమేష్ గారు చత్రుసార్ గారు శ్రీనివాస్ సార్ గారు కృష్ణా సార్ గారు శంకర్ నాయక్ సార్ గారు మరియు సంస్థ టీం లీడర్స్ మెంబర్స్ అసోసియేట్స్ చంద్రకళ గారు శ్యాంసుందర్ రవిదాసు ఎండి ఖాన్ హరికృష్ణ గారు సత్తయ్య యాదగిరి శైలేష్ రామ్ రెడ్డి గారు ఎండి గౌస్ వినోద్ బాలవద్దిరాజు భారతి రవి కుమారి మేడం ఉష మరియు చాలామంది బంధుమిత్రులు ఈ గణతంత్ర వేడుకల్లో పాల్గొని విజయ పతాకాన్ని ఎగురవేసి నారు


తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

# ఢిల్లీలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు..

(మొదటి తరువాయి)

మిలిటరీ కవాతులో త్రివిధ దళాలు తమ సత్తా చాటాయి. కర్తవ్యపథ్ లో తొమ్మిది కిలోమీటర్ల మేర ఈ కవాతు కొనసాగింది.వేడుకల్లో భాగంగా ఢిల్లీలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సుబియాంతో ప్రత్యేక గుర్రపు బండిలో వేదిక వద్దకు చేరుకున్నారు. అనంతరం వారు సైనిక దళాల నుంచి గౌరవవందనం స్వీకరించారు. ఈ వేడుకలకు ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని నరేంద్రమోదీ, పలువురు కేంద్ర మంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా 300 మంది కళాకారుల బృందం వివిధ రకాల దేశీయ వాయిద్యాలతో 'సారే జహాసే అచ్చా' గీతాన్ని వాయించారు. అనంతరం హెలికాప్టర్లు ఆకాశం నుంచి పూల వర్షం కురిపించాయి. గ్రూప్ కెప్టెన్ అలోక్ అహ్లావత్ దీనికి నాయకత్వం వహించారు. ఇండోనేషియాకు చెందిన నేషనల్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ నుంచి 152 మంది బృందం ఈ కవాతులో పాల్గొన్నది. మరో 190 మంది సభ్యుల బృంధం మార్చ్ నిర్వహించింది. లెఫ్టినెంట్ అహాన్ కుమార్ నేతృత్వంలోని 61 మంది అశ్విక దళం కవాతు నిర్వహించింది. అనంతరం ట్యాంక్ T-90 , BMP – 2 శరత్‌తోపాటు నాగ్, బ్రహ్మోస్ క్షిపణి వ్యవస్థలు, పినాక, అగ్నిబాణ్ మల్టీ బ్యారెల్ రాకెట్ లాంఛర్‌లు, ఆకాశ్ వెపన్ సిస్టమ్, చేతక్, బజరంగ్, ఐరావత్ సహా పలు ఆయుధాలను ప్రదర్శించారు. ఈ వేడుకల్లో త్రివిధ దళాలు సంయుక్తంగా ప్రదర్శించిన శకటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'సశక్త్ ఔర్ సురక్షిత్ భారత్' అనే థీమ్‌తో ఈ శకటాన్ని రూపొందించారు. 75వ రిపబ్లిక్ వేడుకలను పురస్కరించుకొని ఢిల్లీలో ప్రధాని నరేంద్రమోదీ సైనిక అమరవీరులకు నివాళులు అర్పించారు. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, త్రివిధదళాల అధిపతులతో కలిసి ఇండియా గేట్ సమీపంలోని జాతీయ యుద్ధస్మారకం వద్దకు చేరుకున్న ప్రధాని మోదీకి రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ స్వాగతం పలికారు. అమరవీరుల స్మారకం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళి అర్పించిన ప్రధాని మోదీ ఆ తర్వాత సైనికవందనం స్వీకరించారు. స్మారకం వద్ద రెండు నిమిషాలు మౌనం పాటించారు. సందర్శకుల పుస్తకంలో సంతకం చేసిన అనంతరం కర్తవ్యపథ్‌కు వెళ్లారు.

# రోల్‌మోడల్‌గా తెలంగాణ

(మొదటి తరువాయి)

నిలుస్తోంది. 2024 వర్షాకాలంలో రికార్డు స్థాయిలో 1.59 కోట్ల టన్నుల వరి ధాన్యం పండింది. దేశంలోనే తెలంగాణ అత్యధిక ఉత్పత్తి సాధించిన రాష్ట్రంగా నిలిచింది. ప్రభుత్వం తన మాటకు కట్టుబడి 27 రోజుల్లోనే రాష్ట్రంలోని 25 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల లోపు రుణాలను మాఫీ చేసింది" అని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆదివారం సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం గవర్నర్ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. "భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఏడాదికి రూ.12 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తారు. రైతుల సంక్షేమం కోసం అవసరమైన సహాయ, సహకారాలు అందించడానికి వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. మహిళా సాధికారితే లక్ష్యంగా ప్రభుత్వం వారికి పెద్దపీట వేస్తోంది. మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, గృహజ్యోతి ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 43 లక్షల కుటుంబాలకు లబ్ది చేకూర్చే రూ.500కే ఎల్‌పీజీ సిలిండర్ పథకం కింద రూ.433.2 కోట్ల సబ్సిడీని అందించింది. రాష్ట్రంలోని స్వయం సహాయక బృందాలకు (ఎస్‌హెచ్‌జీ) 1,000 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టులను కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సంక్షేమ గురుకుల, హాస్టల్ విద్యార్థుల డైట్ చార్జీలను 40 శాతం, కాస్మెటిక్ చార్జీలను 200 శాతం పెంచింది. దావోస్ సదస్సులో రూ.1,78,950 కోట్ల పెట్టుబడులను సాధించి తెలంగాణ రికార్డు సృష్టించింది" అని గవర్నర్ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రస్తావించారు. "స్వేచ్ఛ ప్రత్యేక హక్కుకాదు%ా% అది బాధ్యత" అన్న అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సమానత్వం, న్యాయం, సామరస్యం, అభివృద్ధి వైపు తెలంగాణ పయనిస్తోంది" అని గవర్నర్ తన ప్రసంగాన్ని ముగించారు. రాష్ట్ర ప్రభుత్వంలో వివిధ విభాగాల్లో అత్యుత్తమ సేవలందించిన పలువురు అధికారులకు ఈ సందర్భంగా గవర్నర్ పురస్కారాలు అందజేశారు.

**అమరులకు సీఎం నివాళులు**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సికింద్రాబాద్‌లోని అమరవీరుల సైనిక్ స్మారక్ వద్ద నివాళులర్పించి రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రులు, ఎమ్మెల్యేలు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# వ్యవసాయాన్ని పండుగగా మార్చాం

(మొదటి తరువాయి)


కోస్గి మండలం చంద్రవంచ గ్రామం లో ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల పంపిణీ పథకాలను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్‌ను, కొత్త రేషన్ కార్డులను లబ్దిదారులకు సీఎం అందజేశారు. మొత్తం 734 మందికి రైతు భరోసా చెక్కులు, ఇందిరమ్మ ఇండ్ల పథకానికి రూ.11.80కోట్ల విలువైన చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి 2023 దాకా కొడంగల్‌కు జరగాల్సిన స్థాయిలో న్యాయం జరగలేదన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ తమ చిత్తశుద్ధిని నిరూపించు కుంటున్నామని అన్నారు. పదేండ్లుగా పక్కా ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వకుండా ప్రజాధనాన్ని లూటీ చేసి కోట్లాది రూపాయలను బీఆర్ఎస్ నాయకులు వెనకేసుకున్నారని విమర్శించారు. విద్యా ఉద్యోగాల కల్పనలో అగ్రభాగాన నిలిచా మని, అధికారంలోకి రాగానే 55,163 మందికిపైగా ప్రభుత్వ ఉద్యోగాలిచ్చినట్టు తెలిపారు. కొడంగల్ గడ్డమీది నుంచి గెలిచి రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తాను ఈ ప్రాంతానికి పరిశ్రమలు తీసుకొచ్చి ఉపాధి కల్పించాలని పని చేస్తుంటే బీఆర్ఎస్ నాయకులు కండ్లుమండి అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూమికి విత్తనం ఎంత అనుబంధమో.. రైతులకు సంక్షేమ పథకాలు సైతం అంతే అనుబంధంగా ఉంటాయని అన్నారు.

వ్యవసాయాన్ని పండుగగా మార్చిన ఘనత కాంగ్రెస్‌దే.. గిట్టుబాటు ధర, సంక్షేమ పథకాలు అమలు చేస్తూ వ్యవసాయాన్ని పండుగగా మార్చిన ఘనత కాంగ్రెస్‌దేనని తెలిపారు. అప్పట్లో ప్రధాని మన్మోహన్‌సింగ్ ఒక్క సంతకంతో దేశమంతా రుణమాఫీ చేశారని సీఎం గుర్తుచేశారు. ఇప్పుడు రాష్ట్రంలో రైతులకు ఒకే విడతలో రూ.2లక్షల వరకు రుణమాఫీ చేశామని అన్నారు. గతేడాది ఆగస్టు 15న 25 లక్షల మంది ఖాతాల్లో రూ.21 వేల కోట్లు వేసినట్టు తెలిపారు. ఇలా రుణమాఫీ చేసిన రాష్ట్రం మరొకటి లేదని అన్నారు. సాగు ఖర్చులు పెరిగాయని రైతు భరోసా నిధులు పెంచామని, ఏడాదికి ఎకరాకు రూ.12వేల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా ఏడాదికి రూ.20వేల కోట్ల చొప్పున రైతు భరోసాను చెల్లించ బోతున్నట్టు చెప్పారు. ఇవాళ ఆదివారం కాబట్టి రైతుభరోసా డబ్బులు జమకావని, అర్ధరాత్రి 12 దాటగానే రైతుల ఖాతాల్లో డబ్బులు జమవుతాయని స్పష్టం చేశారు. అలాగే, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా భూమి లేని వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12వేలు చొప్పున 10 లక్షల కుటుంబాలకు ఇవ్వనున్నట్టు తెలిపారు.

# 100వ ప్రయోగానికి ఇస్రో సిద్ధం..!

(మొదటి తరువాయి)

రాకెట్‌ను నింగిలోకి పంపనున్నది. ఈ రాకెట్ ద్వారా ఎన్వీఎస్–02 ఉపగ్రహాన్ని భారత్ స్పేస్‌లోకి పంపనున్నది. అయితే, జీఎస్ఎల్వీ–15 రాకెట్‌తో ఎన్‌వీఎస్ ఉపగ్రహం అనుసంధాన ప్రక్రియ పూర్తయ్యిందని ఇస్రో ఆదివారం పేర్కొంది.ఈ విషయాన్ని సోషల్ మీడియా 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొంది. ప్రయోగం సందర్భంగా కౌంట్‌డౌన్‌లో మూడురోజుల కంటే తక్కువ సమయం మాత్రమే మిగిలి ఉందని ఇస్రో పేర్కొంది. జీఎస్ఎల్వీ–ఎఫ్ 15 రాకెట్ ఎన్‌వీఎస్–02 ఉపగ్రహాన్ని భూస్థిర లక్ష్యలో ప్రేవశపెడుతుందని పేర్కొంది. షార్‌లోని రెండో లాంచ్‌ప్యాడ్ నుంచి ప్రయోగం చేపట్టనున్నట్లు తెలిపింది. ఈ ఉపగ్రహం సెకండ్ జెనరేషన్ శాటిలైట్ కాగా.. ఎన్‌వీఎస్–01 ఉపగ్రహాన్ని 29 మే 2023న ఇస్రో నింగిలోకి పంపింది. ఇది ఎన్‌వీఎస్–02 ఉపగ్రహం ఎన్‌వీఎస్ సిరీస్‌లో రెండో ఉపగ్రహం. ఎల్1, ఎల్5, ఎస్ బ్యాండ్‌లలో నావిగేషన్ పేలోడ్లను.. అలాగే తొలితరం ఉపగ్రహం ఎన్‌వీఎస్–01లో



ఉన్నట్లుగానే సీబ్యాండ్‌లో రేజింగ్ పేలోడ్స్ ఉంటాయి. నావిక్ (%ఛిఖజ×జ%) అనేది భారతదేశ స్వతంత్ర ప్రాంతీయ నావిగేషన్ ఉపగ్రహ వ్యవస్థ.భారత భూభాగం నుంచి దాదాపు 1500 కిలోమీటర్ల వరకు విస్తరించి ఉన్న ప్రాంతాల్లో వినియోగదారులకు ఖచ్చితమైన స్థానం, వేగం, సమయం సేవలను అందించడం దీని ఉద్దేశం. కొత్త శాటిలైట్‌తో దేశీయ నావిగేషన్ వ్యవస్థ నావిక్ మరింత విస్తృతం కానున్నది. ఈ ఉపగ్రహాన్ని బెంగళూరులోని యూఆర్‌రావు శాటిలైట్ సెంటర్‌లో రూపొందించగా.. ఇతర శాటిలైట్ సెంటర్లు సహకారం అందించాయి. జీఎస్ఎల్వీ–ఎఫ్15 రాకెట్ జీఎస్ఎల్వీ సిరీస్‌లో 17వది కావడం విశేషం. దేశీయ క్రయోజెనిక్ స్టేజ్ కలిగిన 11వ రాకెట్. ఈ ప్రయోగం ద్వారా ఎన్‌వీఎస్–02 ఉపగ్రహాన్ని జియోసింక్రనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లోకి ఇస్రో ప్రవేశపెడుతుంది.

# మండలానికో ఊరంటే ఏడాదైనా పూర్తి కావు

(మొదటి తరువాయి)

అమలు చేయాలని డిమాండ్ చేశారు. "మండలానికి ఒక గ్రామంలోనే మీ కాంగ్రెస్ మ్యానిఫెస్టో పంచిందా? "అందరికీ అన్నీ" మాట మరిచి, నేడు "కొందరికే కొన్ని" పేరిట మభ్యపెడితే కాంగ్రెస్ నయవంచనను తెలంగాణ ప్రజలు క్షమించరు. ఎన్నికలప్పుడు అబద్ధపు హామీలను ప్రచారం చేసి "వన్ ఇయర్" తరువాత "వన్ విలేజ్" అనడం ప్రజలకు వెన్నుపోటు పొడవడమే. ప్రతిపక్షంగా ఇంకో నాలుగేండ్లు ఓపిక పట్టడానికి మేము సిద్ధం. కానీ ఏరు దాటక తెప్ప తగలేసే మీ ఏడాది దగా పాలన చూసిన తర్వాత ఆగడానికి ప్రజలు మాత్రం సిద్ధంగా లేరు. పథకాలు రాని గ్రామాల్లో ప్రజలు తిరగబడతారు" అని కేటీఆర్ హెచ్చరించారు.

**మంద కృష్ణకు కేటీఆర్ శుభాకాంక్షలు**

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం పట్ల కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. "అణగారిన వర్గాల ధిక్కారానికి ప్రతీకగా నిలిచి, తన రాజీలేని పోరాటంతో సామాజిక న్యాయ సాధన కోసం ఉద్యమిస్తున్న మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ రావడం ఆయా వర్గాలకు దక్కిన గౌరవం" అని కేటీఆర్ పేర్కొన్నారు.

# పాలమూరును ఎండబెట్టింది నువ్వు కాదా..?

(మొదటి తరువాయి)

ఆదివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ మున్సిపల్ పాలకవర్గం పదవీ కాలం ముగింపు అభినందన సభకు ఆయన హాజరై మాట్లాడారు. కొడంగల్‌లో ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తున్నారని, దమ్ము ధైర్యం ఉంటే చర్చకు రావాలని సవాల్ చేశారు. టీడీపీ, కాంగ్రెస్ పార్టీల వల్లనే పాలమూరు పూర్తిగా ఎండిపోయిందని, రాష్ట్రం ఆవిర్భావం తర్వాత ఆకుపచ్చగా పాలమూరును తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందని అన్నారు. ఈ విషయంలో పాలమూరులో దైవంగా కొలిచే గురుమూర్తి గుడి వద్దకు సీఎం రేవంత్ రెడ్డి వస్తే తాను కూడా వస్తానని, దీనిపై చర్చకు సిద్ధమని స్పష్టంచేశారు. కేసీఆర్ హయాంలో పాలమూరులో ప్రాజెక్టులు నిర్మించి ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందించామన్నారు. రైతులకు బేడీలు వేయించి జైల్లో పెట్టించిన ఘనత రేవంత్ రెడ్డికి ఉందని అన్నారు. రైతుల గురించి మాట్లాడే హక్కు సీఎంకు లేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు చెప్తుంది తప్ప చేతలు కాదన్నారు. రైతు రుణమాఫీకి రెండు లక్షల కోట్లకు పైగా చెక్కును సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు అందించారని, డమ్మీ చెక్కులిచ్చిన చరిత్ర ఆయనకే దక్కిందని విమర్శించారు. రాష్ట్రంలో మరో 10 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయలేదన్నారు. ప్రభుత్వ పథకాలను అందించేందుకు ధరఖాస్తులు తీసుకొని చేతులు దులిపేసుకుంటున్నారని, మళ్లీ మళ్లీ దరఖాస్తులు తీసుకుంటూ కార్యాలయాల చుట్టూ తిప్పుతూ జిరాక్స్ సెంటర్లకు గిరాకీ తెచ్చి పెడుతున్నారని ఆరోపించారు. ఒక్క ఇందిరమ్మ ఇల్లుగాని, ఒక రేషన్ కార్డ్ అయినా ఇచ్చావా అని ప్రశ్నించారు. కాళేశ్వరం కూలిపోయిందని చెప్తున్న సీఎం.. హైదరాబాద్‌కు ఎందుకు 20 టీఎంసీల నీరు తీసుకెళ్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఏడాది పాలనలో 400 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. సొంత తమ్ముడికి కలెక్టర్లతో సలాం కొట్టిస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నా రేవంత్ రెడ్డి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఆయన మంత్రా, ఎమ్మెల్యేనా, ఏమైనా జెడ్పీటీసీనా అని, మీ తమ్ముడు వస్తే కలెక్టర్లు వచ్చి ఎందుకు సమాధానం చెప్పాలన్నారు. 50 ఏండ్లు పరిపాలించిన కాంగ్రెస్, టీడీపీ పాలనలో కేవలం ఐదు మెడికల్ కాలేజీలు వస్తే, పదేండ్ల కేసీఆర్ పాలనలో 32 మెడికల్ కాలేజీలు తెచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.ం

# హుస్సేన్‌సాగర్‌లో అగ్ని ప్రమాదం

(మొదటి తరువాయి)

సందర్భంగా హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజా గ్రౌండ్స్‌లో భారతమాత పౌండేషన్ ఆధ్వర్యంలో మహా హారతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భారీగా బాణాసంచా కాల్చడంతో అదుపుతప్పి సాగర్‌లో ఉన్న రెండు బోట్లపై పడి మంటలు చెలరేగాయి. ఒక్కసారిగా వ్యాపించిన మంటల్లో రెండు బోట్లు కాలి బూడిదయ్యాయి. ప్రమాద సమయంలో బోట్లలో సుమారు 20 మంది ఉండగా, ఇద్దరికి గాయాలయినట్టు సమాచారం. కాగా, ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, సంగీత దర్శకులు ఎం.ఎం. కీరవాణి పాల్గొన్నట్టు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో ఎవరైనా గాయపడ్డారా తదితర వివరాలు తెలియాల్సి ఉంది.

## జూలై తర్వాత జరిగిన ఆక్రమణలపై దృష్టి

(మొదటి తరువాయి)

అధికారులకు రంగనాథ్ సూచించారు. 'ప్రజావాణి'లో హైడ్రాకు వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో ఎక్కడైతే చెరువుల ఆక్రమణలు కొనసాగుతున్నాయో వాటిని మొదట క్షేత్రస్థాయిలో పరిశీలించి అందుకు తగిన ఆధారాలు సేకరించే పనిలో హైడ్రా బృందం తలమునకలై ఉన్నది.ఇదే క్రమంలో ప్రభుత్వ స్థలాలు, పార్కులపై వస్తున్న ఫిర్యాదులను కూడా పరిశీలిస్తున్నారు. అయితే ఇప్పటి వరకు హైడ్రాకు వచ్చిన మొదటి నుంచి వచ్చిన ఫిర్యాదుల్లో సుమారుగా వెయ్యి వరకు ఓఆర్‌ఆర్‌లోని చెరువుల ఆక్రమణలకు సంబంధించినవే ఉన్నాయి. ఆగస్టు నుంచి ఇప్పటి వరకు ఆయా చెరువుల్లో ఆక్రమణలు ఎలా జరిగాయన్న దానిపై అధికారులు ఆరా తీస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఇందుకు సంబంధించి స్థానికులు, ఫిర్యాదుదారులను కలిసి వివరాలు సేకరిస్తున్నారు. ముఖ్యంగా పదిహేను మంది హైడ్రాకు సంబంధించిన అధికారులు ఈ పనిలో నిమగ్నమైనట్లు సమాచారం. తాము సేకరించిన సమాచారాన్ని హైడ్రా కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన తర్వాత వాటిపై చర్యలకు సంబంధించి నిర్ణయం జరుగుతుంది. అయితే తమ వద్దకు వచ్చిన ఫిర్యాదులకు సంబంధించి ఇరుపక్షాలను హైడ్రా ఆఫీసుకు పిలిచి మాట్లాడి ఆ తర్వాత సంబంధిత శాఖల అధికారుల నుంచి సమాచారం తీసుకుని ఆ తర్వాత కూల్చివేతలకు వెళ్తామని హైడ్రా బృందం చెబుతున్నది. వందకు పైగా ఫిర్యాదులపై గ్రౌండ్‌వర్క్ పూర్తయిందని, త్వరలోనే వీటికి సంబంధించి చర్యలు ఉంటాయని వారు పేర్కొన్నారు.

# సంపాదకీయం


## ట్రంప్ ట్రంపస్య ట్రంపోశ్యభ్య

ట్రంపు భలే ఇంపు అన్నాడొక మిత్రుడు. వెంటనే, కాదు కాదు ట్రంపు ఓ కంపు అన్నది ఓ స్నేహితురాలు. కానే కాదు ట్రంపు మాట వినసొంపు అన్నాడో పెద్దమనిషి.. లేదు లేదు ట్రంపు ఏమంత ఇంపైన పదం కాదని మరో పండితురాలు అన్నది. ఈ డైలాగులన్నీ పక్కనే ఉన్నా మాట్లాడుకునేవాళ్లకు తెలియకుండా వింటోంది పిపీలికం అనే మోడ్రన్ చీమ. సహజంగానే దానికి ఎన్నో అనుమానాలొచ్చాయి. రావిశాస్త్రి గారి కథలోలాగ తానూ బయలుదేరి మాంచి తెలివిగలవారిని కలిసి ఇంతకీ ఈ ట్రంపు నిజంగా ఇంపు, కంపు, సొంపునా లేక ఇవేవీ కాని మరో మనిషా అని తెలుసుకోడానికి అక్కడినుండి జనంపై, ప్రపంచంపై పడింది చీమ. మొదట దువ్వాడ జగన్నాథం సినిమా డైలాగులు రాసినతని దగ్గరికి పోయింది పిపీలికం. ఆయన వెంటనే తన డైలాగు ట్రంప్ ట్రంపస్య ట్రంపోశ్యభ్య అన్నాడు. ఈ పదాలకు అర్థమేమిటన్నది పిపీలికం. నేను బిజీగా ఉన్నాను మళ్లీ రమ్మన్నాడాయన. డ్రీం రియలిజంలో లాగ కలనో, నిజమో తెలియకుండానే చీమ తనకిష్టమైన వాళ్ల దగ్గరికి అలవోకగా పోతోంది. అలా ఇంగ్లీషు రచయిత, నాటకకర్త షేక్స్పియర్ దగ్గరికి పోయింది. ట్రంప్ గురించి అడిగింది, మీకేమైనా తెలిస్తే చెప్పమంది. ఆయనొక్కటే మాట చెప్పాడు. ట్రంప్ మిత్రులెవరో చెప్పు. నేను ట్రంపు గురించి చెబుతాను అన్నాడు. ఆయన ప్రమాణ స్వీకారానికి హాజరై వచ్చిన వాళ్లెవరో ముందు కనుక్కో అన్నాడు. చీమ వెంటనే 'ట్రంప్ మిత్రులెవరబ్బా%ౌ%' అనుకుంటూ బయలుదేరింది. ఆయన మిత్రుల్ని వరుసగా కలుస్తోంది. ఒక మిత్రుడేమో ట్రంపంటే అమెరికా ప్రెసిడెంటు అంటే ప్రపంచంలో బాగా ప్రాచుర్యమున్న, బలవంతుడైన వ్యక్తి అన్నాడు. ప్రపంచంలో బలవంతుడైన వ్యక్తి ఎలాగవుతాడు? ఒక్క బాక్సింగు క్రీడాకారిణిని లేదా క్రీడాకారుణ్ణి కొట్టగలడా అని ఆరా తీసింది. కొట్టలేడని చెప్పారు చాలామంది. మరి ప్రపంచంలో అందరికంటే ఎలా బలవంతుడవుతాడు అమెరికా ప్రెసిడెంటు. అది ట్రంపు కావచ్చు ఇంకెవరైనా కావచ్చు అనేసరికి అసలు అమెరికా అధ్యక్షుడంటే ప్రపంచ పోలీసు నీకేం తెలుసు? అని ఇంకొకరన్నారు. మరి మామూలు సూటు బూటు వేసుకున్నాడు కదా పోలీసెలా అవుతాడు? వాళ్ల యూనిఫాం కూడా వేసుకోలేదు కదా అంది పిపీలికం. ఓసి పిచ్చి పిపీలికమా అదంతే! ప్రపంచ పోలీసు అలాగే ఉంటాడు మరి. చేతిలో లాఠీ పెట్టుకొని ఉంటాడా ఏమన్నా? అవసరమొచ్చినప్పుడు తన లాఠీ లాంటి ఆధిపత్యం చూపిస్తాడు అదే అందులో ఉన్న తమాషా అన్నారింకొకరు.

అసలు ఈ రాష్ట్రంలో, ఈ దేశంలో కాదు నేను సీదా అమెరికాకే పోయి ట్రంపు ఆఫీసులో ఏమేమి జరుగుతాయో చూసిరావడం మేలు అనుకొని పిపీలికం రాజీవ్ గాంధీ ఎయిర్‌పోర్టుకు బయలుదేరింది. ఎటువంటి పాస్‌పోర్టు, వీసా కనీసం టికెట్టు కూడా లేకుండానే విమానమెక్కేసింది. విమానంలో పోతున్న భారతీయులు అక్కడ పౌరసత్వం ఉన్నోళ్లు, ఇప్పుడు తీసుకుందామని ప్రయత్నాలు చేస్తున్నవాళ్లు మాట్లాడుకునే మాటలు మన పిపీలికం చెవిలో పడ్డాయి. తన దేశ పౌరుల క్షేమమే తనకు ముఖ్యం అని ట్రంప్ మాటలున్న వీడియో చూస్తున్నాడు ఒక యువకుడు. పక్కనే ఇంకో యువతి, ఇద్దరూ భార్యాభర్తలు అక్కడ ఒకరికి ఉద్యోగముంది ఇంకొకరికి ప్రయత్నం చేద్దామని పోతున్నారు. తెలుగులో మాట్లాడుతుండడం విని పిపీలికానికి ఆశ్చర్యమేసింది. అరే వీళ్ళు తెలుగోళ్ళు కదా ఇంగ్లీషులో కదా మాట్లాడాల్సింది అనుకుంది కూడా. పక్కనోళ్లకు తెలియకుండా అలా తెలుగులో మాట్లాడుతున్నారని తరువాత అర్థమయింది. ఇప్పుడు ట్రంపు చేస్తున్న పనులకు, మాట్లాడుతున్న మాటలకు ఎక్కువగా భయపడుతున్నది భారతీయులే అని అర్థమయింది. ఇంతలో వాషింగ్టన్ వచ్చిందని అందరూ దిగిపోతున్నారు. మెల్లగా అందరూ దిగిపోయినాక తానూ దిగింది. తననెవరైనా చూస్తున్నారేమోనని మొదట అనుమానపడింది. ఎవరి పనుల్లో వాళ్లున్నారు. అక్కడి చీమలు కూడా తనని చూసినట్టు అనిపించింది కాని అవి పెద్దగా పట్టించుకోలేదు. ట్రంప్ పాలనలో తమకేమైనా మేలు జరుగుతుందని అనుకుంటున్నారా అని వాటిని అడిగింది పిపీలికం వచ్చీరాని ఇంగ్లీషులో. ఎవరొస్తే ఏమన్నట్టు మాట్లాడాయి అవి కూడా. సరేననుకుని మెల్లగా ప్రెసిడెంటు ఉండే శ్వేతసౌధం వైపు పోయింది. అక్కడ చీమలతో ఇంటర్వ్యూ చేసి కొన్ని వివరాలు రాబట్టింది. విలేకరులతో ట్రంప్ ఏర్పాటు చేసిన ఇష్టాగోష్టి అది. అందరికీ వాళ్ళ టిఫిన్లు ఇచ్చారు. వాళ్లు తినేలోపు వైట్‌హౌస్ వంటశాలలో తనకు నచ్చినవి తినొచ్చింది పిపీలికం. విలేకరులు అడుగుతున్న ప్రశ్నలకు సమాధానాలిస్తున్నాడు ట్రంప్. ఈ దేశంలో పుట్టినంత మాత్రాన ఇక్కడి పౌరసత్వం రాదని కరాఖండిగా చెబుతున్నాడు. అలా చేస్తే మన దేశానికి నష్టం కదా అన్న ఒక ప్రశ్నకు ముందు నాదేశ పౌరుల్ని కాపాడుకోవడం నా విధి అంటున్నాడు. ఫలానా తేదీ తరువాత పుట్టేటోళ్లకు పౌరసత్వం రాదంటున్నాడు. మొదట సరైన పత్రాల్లేని ఐదు వందల విదేశీ పౌరుల్ని వాళ్ల వాళ్ల దేశాలకు పంపేశానన్నాడు. ఇలా చేస్తే వాళ్లు చేసే పనులు అంత తక్కువ జీతాలకు ఇతరులు చేయరు కదా అని ఒక విలేకరి అడిగాడు. నువ్వు బైడెన్ మనిషివా? అన్నాడు ట్రంపు. ఆ నోటి కంపు భరించలేక ఊరుకున్నాడు ఆ విలేకరి. దానికీ మార్గం చూపుతానన్నాడు. ఆ సమావేశం తరువాత పెద్ద పెద్ద కంపెనీల సీయీవోలతో సమావేశమయ్యాడు అధ్యక్షుడు. అక్కడికీ పోయింది మన పిపీలికం. అక్కడ వాళ్లు నిర్దేశించినవి తన సహాయకుడు అన్నీ రాసుకుంటున్నాడు. త్వరలో ఇవన్నీ చేస్తానని చెబుతున్నాడు వాళ్లకి. అమెరికాలో కొన్ని రాష్ట్రాలకు కూడా పోయింది పిపీలికం. అన్ని దేశాల వాళ్ల ఇళ్లకూ పిలవని పేరంటంలా పోయి అక్కడక్కడ కొన్ని విషయాలు కనుక్కుంది. అయినా తృప్తి కలుగలేదు దానికి. ఓ రోజు ట్యాంక్‌బండ్ దగ్గర ఓ పెద్దాయన కూచొని ఉన్నాడు. ఆయన్నడిగితే ఏమైనా తెలుస్తుందేమోనని మెల్లగా కదిలించింది. నువ్వు రావి శాస్త్రి పిపీలికానివా అన్నాడాయన. నేను కొత్త తరం పిపీలికాన్ని. ఐనా నాకూ కొన్ని అనుమానాలున్నాయి అని అమెరికా అధ్యక్షుడి గురించిన విషయం అడిగింది. చూడూ సీదా ఉస్మానియా యూనివర్సిటీకి పో. అక్కడ అపర్ణ అనే విద్యార్థిని అమెరికా అధ్యక్షులపై పరిశోధన చేస్తోంది. ఆమె తీరుస్తుంది నీ అనుమానాలు అన్నాడు. సరేనని ఆమెను కలిసింది. తనకున్న అనుమానాలన్నీ అడిగింది. ఇంతలేవు నీవు అనుకోకుండా పిపీలికం గారూ అని మొదలు పెట్టింది అపర్ణ. 'సూటు బూట్లు, మంచి తిండి, వైట్‌హౌస్ నివాసం, మంచి గుర్తింపు, ప్రథమ పౌరుడు భార్యకు ప్రథమ పౌరురాలు, చార్టరు విమానాలు, మంచి కార్లు ఇలా అన్నీ ఉంటాయి అధ్యక్షుల వారికి. ఏ అధ్యక్షుడైనా ఏమున్నది గర్వకారణం అన్నట్టుగా రీగన్ కాదు, ఒబామా కాదు ఇంకెవరైనా తమ దేశంలో ఉన్న పెట్టుబడిదారులే ఆ దేశాన్ని, తద్వారా ప్రపంచాన్ని కంట్రోలు చేసేది.

# జ్ఞానమొక్కటే నిలిచి వెలుగును

నేడు దేశాన్ని పట్టిపీడిస్తున్న వాటిలో కులం, మతం, జాతుల సమస్యలు ముఖ్యమైనవి. చరిత్రలో మతం ప్రజలను ఏకం చేసిన దృష్టాంతాల కన్నా వైషమ్యాలు, విద్వేషాలు రెచ్చగొట్టే దుస్సంఘటనలే ఎక్కువగా కనిపిస్తాయి. దేశవిభజన సందర్భంగా చెలరేగిన మతఘర్షణలు, అయోధ్యలో బాబ్రీ మసీదు కూల్చివేత, మైనార్టీలపై మూకదాడులు, మత అల్లర్లు ఇందుకు కొన్ని ఉదాహరణలు. మత ఉన్మాదం, పరమత ద్వేషం వంటివి చరిత్రలో అనేక సందర్భాల్లో రక్తపాతానికి దారితీశాయంటే అతిశయోక్తి కాదు. 'మనిషిని మంచి బాటలో నడిపించే కళ్లెమన్న మాటేమోగాని కత్తికటార్లిచ్చి ఉన్మాదప్పురెక్కించడం మాత్రం చరిత్రనిండా నిండిన ఖరాబు' అంటారో రచయిత. దేశంలో మనిషి పుట్టుకను బట్టి మత ముద్ర పడుతోంది. మత భావన, విశ్వాసం, మతాభిమానం ఉగ్గుపాలతో రంగరించి పోస్తున్నారు. ఇది క్రమేణా దురభిమానంగా, పరమత విద్వేషంగా మారితే జరిగే పరిణామాలేమిటో దేశం చూసింది. పాలకవర్గాల చేతిలో ఇదొక ఆయుధంగా మారుతోంది. 'ఎల్లలోకము వొక్కయిల్లై %-% వర్ణ భేదములెల్ల కల్లై/ వెల నెరుగని ప్రేమబంధము- వేడుకలు కురియ/ మతములన్నియు మాసిపోవును- జ్ఞాన మొక్కటే నిలిచి వెలుగును' అంటారు గురజాడ. ఆయన ఈ స్వప్నానికి సరిగ్గా 114 సంవత్సరాలైంది. ఈనాటికీ ఆయన కోరుకున్న సమాజం రాలేదు. మతం వ్యక్తిగతం. మతాన్ని, రాజకీయాలను కలగాపులగం చేయకూడదు. మత స్వేచ్ఛవేరు, రాజకీయాల్లో మతాన్ని చొప్పించడం వేరు. ప్రస్తుతం అధికారంలో వున్న బిజెపి%ౌ% ఈ రెండింటినీ కలగాపులగం చేసింది. సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సొసైటీ అండ్ సెక్యులరిజం (సిఎస్‌ఎస్‌ఎస్) నివేదిక ప్రకారం.. భారతదేశం 2024లో 59 మతపరమైన అల్లర్లను చూసింది. 2023లో జరిగిన 32 అల్లర్లతో పోల్చితే ఇది 84శాతం ఎక్కువ. ముఖ్యంగా మతపరమైన పండుగలు, ఊరేగింపుల సమయంలో ఈ అల్లర్లు జరిగినట్లు ఈ నివేదిక వెల్లడించింది. వీటిలో ఏడు సంఘటనలు గోహత్య ఆరోపణలతో ముడిపడి వున్నాయి. మతం పేరిట ఏ



వికృతమైనా చెలామణి అయినట్లే%ౌ% మొత్తం ఈ అల్లర్లలో అత్యధికం ముస్లిములు లక్ష్యంగా జరిగినవే. ఈ మత విద్వేషాల విచ్చుకత్తుల ధాటికి భారతీయ సాంస్కృతిక ఔన్నత్యం ఛిద్రమౌతోంది. 'ఇది 21వ శతాబ్దం. మతం పేరిట మనమెక్కడికి దిగజారిపోతున్నాం%ౌ% విద్వేష నేరాలను ఉపేక్షిస్తే, ఏదోకనాటికి అవి మీ తలుపూ తడతాయి. ఆపై అమాయకుల ప్రాణాలెన్నో కడతేరిపోతాయి' అని ఓ సందర్భంలో సర్వోన్నత న్యాయస్థానం హెచ్చరించింది. 'ప్రసార మాధ్యమాల్లో వెల్లువెత్తుతున్న విద్వేష వ్యాఖ్యలకు భారత ప్రభుత్వం మౌన ప్రేక్షకురాలిగా మిగిలిపోతోందెందుకు? దీన్నో స్వల్ప విషయంగా భావిస్తున్నారెందుకు?' అని కూడా లోగడ కేంద్రాన్ని తీవ్రంగానే మందలించింది. విశేషమేమిటంటే- ఈ మతపరమైన అల్లర్లన్నీ బిజెపి పాలిత లేదా ఇతర పార్టీలతో సంకీర్ణంలో పాలన చేస్తున్న రాష్ట్రాల్లోనే జరిగాయి. మతం మర్రిచెట్టులా విస్తరించింది. అజ్ఞానమే జ్ఞానమై రాజ్యమేలుతున్నది. ప్రసార మాధ్యమాలను ఉపయోగించుకొని, అజ్ఞానానికి సరికొత్త వ్యాఖ్యానాలు జోడించి జనం మీదికి చిమ్ముతున్నారు. ప్రశ్నించిన వాళ్లను వెంటాడి, వేటాడి హింసిస్తున్నారు. 'దేశ మనియెడి దొడ్డ వృక్షం/ ప్రేమలను పూలెత్త వలెనోయి' అంటారు గురజాడ. ప్రజల మధ్య విద్వేషాగ్నులు రగిలించే వారికి ఈ ఒక్కమాట చాలు. కులం, మతం, జాతి, వర్ణం వంటి ముక్కలు ముక్కలైన ఇరుకైన గోడల మధ్య ప్రపంచం మగ్గిపోకూడదు. 'కుల మతాలను వొదిలిపెట్టడం ఒక మహత్కార్యం కాదు. కాని వొదిలిపెట్టలేకపోవడం అల్పత్వం, భీరుత్వం, అంధత్వం. వీటన్నిటికన్నా గొప్పది అసలైన మనిషితనం' అంటారు చలం. మానవ ప్రేమ పునాదిగా కులమతాల ప్రసక్తిలేని అసలైన లౌకిక భారతదేశం ఆవిర్భవించేదాకా%ౌ% జ్ఞానమయమైన సమాజం రూపొందేదాక%ౌ% లౌకిక, భౌతిక, ప్రజాతంత్ర వాదులంతా విజ్ఞానం స్వేచ్ఛగా మనగలిగే ప్రపంచం కోసం, మత సామరస్యం కోసం ప్రతినబూనాలి.

# సామ్రాజ్యవాదం - వాణిజ్య వైరం

అమెరికా నాయకత్వంలోని సామ్రాజ్యవాద దేశాలు ఏకపక్షంగా ఇతర దేశాలపై విధించే ఆంక్షలకు ఐరాస నుండి ఎటువంటి ఆమోద ముద్రా లేదు. తమ చెప్పుచేతల్లో మెలగడానికి నిరాకరించే సాహసానికి ఒడిగట్టినందుకు ప్రపంచంలో మూడో వంతు దేశాల మీద ఇప్పటివరకూ ఏదో ఒక విధమైన ఆంక్షలను విధించినట్టు ఒక అంచనా. పశ్చిమ దేశాలలోని ఆర్థిక సంస్థలలో ఆ యా దేశాలు పెట్టిన పెట్టుబడులను స్తంభింపజేయడం ఆ ఆంక్షలలోని ఒక భాగం. ఇరాన్, క్యూబా, ఉత్తర కొరియా వంటి దేశాల విషయంలో ఇదే జరుగుతోంది. ఇటీవల రష్యా కూడా వాటితో పాటు ఈ తరహా ఆంక్షలకు గురైంది. ఈ విధంగా సంపదను స్తంభింపజేయడం పెట్టుబడిదారీ సూత్రాలకే విరుద్ధం. అది కేవలం అంతర్జాతీయ దారి దోపిడీ మాత్రమే. కాని సామ్రాజ్యవాద దేశాలకు ఇటువంటి చర్యలు చేపట్టడంలో ఎటువంటి ఊగిసలాటలూ ఉండవు. పుండు మీద కారం జల్లినట్టు, ఇటీవల ఉక్రెయిన్ యుద్ధం సందర్భంగా స్తంభింపజేసిన రష్యన్ పెట్టుబడుల మీద వచ్చిన వడ్డీని ఆ రష్యా మీద ఉక్రెయిన్ సాగిస్తున్న యుద్ధానికే ఆర్థిక తోడ్పాటుగా అమెరికా అందించింది ఇంకోవైపు నయా ఉదారవాద విధానాలను మూడవ ప్రపంచ దేశాల మీద అదే పనిగా రుద్దుతున్నారు. అదంతా ఆ దేశాల మంచికేనని మోసపుచ్చే విధంగా చెప్తున్నారు. అంతర్జాతీయ వ్యాపారం మీద ఎటువంటి షరతులూ, ఆంక్షలూ విధించకూడదన్నది ఆ విధానాలలో ఒక భాగం. కాని, అమెరికా తన వంతుకు వచ్చేసరికి మాత్రం అందుకు భిన్నంగా ఆంక్షలు విధించడానికి పూనుకుంది. తమ దేశంలో ఉపాధి అవకాశాలను పెంచుకోడానికి, వాణిజ్య లోటును తగ్గించుకోడానికి ఈ విధంగా చేస్తోంది. ఇతర దేశాలు మాత్రం ఆ విధంగా చేయడానికి వీలు లేదని కన్నెర్ర చేస్తుంది. అమెరికా అనుసరించే ఈ రక్షణాత్మక విధానం ప్రధానంగా చైనాను లక్ష్యంగా చేసుకుంది. ఇప్పుడు ఆ చర్యలను మరింత కఠినంగా అమలు చేయబోతున్నట్టు ట్రంప్ ప్రకటించాడు. చైనా నుండి వచ్చే దిగుమతులపై ఇప్పుడున్న సుంకాలకు తోడు అదనంగా మరో 10 శాతం సుంకాన్ని విధించనున్నట్టు ప్రతిపాదించాడు. చైనా నుండి అవాంఛనీయమైన ఔషధాలు దిగుమతి అవుతున్నాయని, అటువంటి సరుకులు రాకుండా చర్యలు తీసుకుంటామని చైనా నాయకులు హామీ ఇచ్చినా దానిని నిలుపుకోలేకపోయారని, అందుకే




అదనపు సుంకాన్ని విధిస్తున్నామని ట్రంప్ తన చర్యను సమర్థించుకుంటున్నాడు.

తాను ఏమనుకుంటే అది చేయగలనని అమెరికన్ సామ్రాజ్యవాదం భావిస్తోంది. తాను ఏం చేస్తే అదే చట్టం అన్నట్టు ఉంది. పెట్టుబడిదారీ వ్యవస్థ సూత్రాలనే తాను ఉల్లంఘించినా, తక్కిన దేశాలు ఏ సూత్రాలను పాటించాలో నిర్దేశించే తాను అవే సూత్రాలను ఉల్లంఘించినా అమెరికా లెక్క చేయదు. ఐతే, ఈ ఏకపక్ష ధోరణి ఇప్పుడు తీవ్ర సవాలును ఎదుర్కుంటోంది. ఇంకా చెప్పాలంటే కుక్క కాటుకి చెప్పు దెబ్బ అన్న పరిస్థితిని అమెరికా చవిచూస్తోంది సెమి కండక్టర్ల తయారీకి సంబంధించిన టెక్నాలజీని చైనాకు ఎగుమతి చేయకూడదని అమెరికా నిషేధించింది. దానికి ప్రతిస్పందనగా చైనా యాంటిమొనీ అనే లోహాన్ని అమెరికాకు ఎగుమతి చేయకుండా నిషేధించింది (ఈ యాంటిమొనీని వివిధ "భద్రతా" సంబంధిత కార్యకలాపాలలో వినియోగిస్తారు.). దాని వలన అమెరికాలో యాంటిమొనీ ధర విపరీతంగా పెరిగింది. ఇటీవల తాము అమెరికా నుండి ముడిచమురు కొనుగోలును మొత్తంగా ఆపేస్తున్నామని చైనా ప్రకటించింది. ఇది అమెరికాకు పెద్ద దెబ్బ. ఇప్పటికే అమెరికన్ చమురు దిగుమతులను చైనా తగ్గించుకుంటూ వస్తోంది. 2023లో 15.06 కోట్ల బ్యారెళ్ళ ముడిచమురును దిగుమతి చేసుకుంటే దానిని 2024లో 8.19 కోట్ల బ్యారెళ్ళకు తగ్గించుకుంది. అంటే 46 శాతం తగ్గింది. అమెరికా నుండి ముడిచమురును కొనుగోలు చేసే దేశాలలో రెండవ అతి పెద్ద కొనుగోలుదారుగా ఉండిన చైనా ఇప్పుడు ఆరవ స్థానానికి తగ్గింది. ఇప్పుడు పూర్తిగా ఆ దిగుమతులను అమెరికా నుండి నిలిపివేయబోతోంది. ట్రంప్ హయాంలో అమెరికా ప్రపంచంలోనే అతి పెద్ద ముడి చమురు ఉత్పత్తిదారుగా, ఎగుమతిదారుగా తయారైంది. రష్యా నుండి యూరోపియన్ దేశాలు సహజ వాయువును దిగుమతి చేసుకోడానికి నిర్మించిన 'నార్డ్ స్ట్రీమ్' గ్యాస్ పైప్ లైన్‌ను 2022లో పేల్చివేయడం వెనుక సిఐఎ హస్తం ఉందని అమెరికన్ పాత్రికేయుడు సైమోర్ హెర్ష్ బలంగా వాదిస్తున్నాడు. అలా పేల్చివేయడం ద్వారా యూరప్ దేశాలు రష్యా నుండి దిగుమతి చేసుకునే బదులు అమెరికా మీద ఆధారపడవలసి వస్తుందన్నదే అమెరికా వ్యూహం. ఆ తర్వాత వాస్తవంగా అదే జరిగింది. కాని ఇప్పుడు చైనా అమెరికా నుండి చమురు కొనుగోలును నిషేధిస్తే అమెరికా కొత్త కొనుగోలుదారులను వెతుక్కోవలసి వస్తుంది.

అమెరికా నుండి ముడి చమురు దిగుమతులను నిలిపి వేయాలని చైనా నిర్ణయించడం కేవలం ఒక తక్షణ వాణిజ్య ప్రతీకార చర్య మాత్రమే కాదు. అమెరికా మీద ఇంధన అవసరాల కోసం ఆధారపడే స్థితి నుండి బైటపడాలన్న ఆలోచన కూడా ఉంది. అలా ఆధారపడే స్థితి కొనసాగితే భవిష్యత్తులో అమెరికా ఎప్పుడైనా చైనాను బ్లాక్‌మెయిల్ చేసే అవకాశం ఉంటుంది. అమెరికా నుండి వచ్చే ముడిచమురు దిగుమతులను నిలిపివేస్తే అప్పుడు చైనా ఇంధన అవసరాలు ఎలా తీరుతాయి? దీనిని పరిష్కరించడానికి రష్యా నుండి, ఇరాన్ నుండి, వెనిజులా నుండి ముడి చమురు దిగుమతులను పెంచుకోవాలని చైనా నిర్ణయించింది

# కామ్రేడ్ కొంగరి నారాయణ ఆశయ సాధనకై పోరాడుదాం...



సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో..

**ముస్త్యాల,జనవరి26 ప్రజా స్వేచ్ఛ**

స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ కొంగరి నారాయణ ఆశయ సాధన కోసం ముస్త్యాల గ్రామ కమ్యూనిస్టు కార్యకర్తలు ప్రజా సమస్యల సాధన కోసం అంకిత భావంతో పోరాడాలని పిలుపునిచ్చారు. కామ్రేడ్ కొంగరి నారాయణ గారి 18వ వర్ధంతి సందర్భంగా ఆదివారం రోజున ముస్త్యాల సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో అతని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి జోహార్లు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కొంగరి వెంకట మావో మాట్లాడుతూ నాడు స్వాతంత్రం కోసం, దున్నే వానికి భూమి కావాలని, వెట్టి చాకిరి విముక్తి కావాలని, దొరల జమీందారుల ఆగడాలు అణిచివేయబడాలని, నైజాం ప్రభువు గద్దె దిగి తెలంగాణ ప్రాంతం భారత ప్రభుత్వంలో విలీనం కావాలని, తెలంగాణకు విముక్తి జరగాలని, రజాకార్ల దుర్మార్గాలకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని నాటి ఎర్ర జెండా ఆంధ్ర మహాసభ కర్తవ్యాన్ని నిర్వర్తించిన కామ్రేడ్ కొంగరి నారాయణ త్యాగం వెలకట్ట లేనిదని వేలాది ఎకరాల భూములను పేదలకు, బడుగు బలహీన వర్గాల ప్రజలకు, వృత్తిదారులకు దక్కే విధంగా నాటి ప్రజలను చైతన్య పర్చి నీ బంచన్ దొర కాళ్ళు మొక్కుతా అని అర్తించే దీనులను ఏకంచేసి భరతలను,ఒడిసెలను, బందూకుల ను అందించి ఎర్ర జెండా నాయకత్వంలో పేదలు సాధించుకున్న భూములపై నేటి ప్రభుత్వాలు కన్నేసి పరిశ్రమల పేరుతో లాకొనే ప్రయత్నాలు చేస్తున్నాయని,నేడు ప్రవేటికరణ పేరుతో దేశ సంపదను బడా భూస్వామ్య పెట్టుబడి దారులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కట్ట బెట్టుతుఉన్నాయని పేదలకు కనీస విద్యా, వైద్యం, ఇల్లు, ఉపాధి కి దూరం చేస్తున్నాయని,అనేక మంది పేదలు అర్ధాకలితో అలమటిస్తూ ఉన్నారని,నేడు సాగుతున్న ఈ దుర్మార్గమైన వ్యవస్థకు వేతిరేకంగా అందరూ సమానంగా శాంతి, సౌఖ్యా లతో జీవించే విధంగా కామ్రేడ్ కొంగరి నారాయణ కోరుకొన్న సమ సమాజ స్థాపన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు రేపాక కుమార్ ,శాఖ కార్యదర్శులు ఎండి ఎజాస్, గుండ్ర రవీందర్, పార్టీ సభ్యులు కొంగరి కృష్ణమూర్తి, కొంగరి చంద్ర మజూందార్, మైసంపల్లి రాహుల్, చింతకింది దానల్, కర్రే సత్తయ్య, యాడారం బ్రహ్మయ్య, తరిగొప్పుల సహదేవులు, కొంగరి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ కొంగరి నారాయణ స్మారక విజ్ఞాన సేవా సంఘం అధ్యక్షులు కొంగరి వెంకట మావో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా

సభాధ్యక్షురాలు మన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గౌరవ శ్రీ పద్మలత మేడం గారికి, వేదిక మీద ఉన్న పెద్దలందరికీ, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు, గ్రామ ప్రముఖులు, యువజనులందరికీ, విద్యార్థిని విద్యార్థులకు పేరుపేరునా కామ్రేడ్ కొంగరి నారాయణ స్మారక విజ్ఞాన సేవా సంఘం ట్రస్ట్ ముస్త్యాల గారి వైపున విప్లవ ధన్యవాదములు తెలియచేస్తున్నాము. మన రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకొని అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయినప్పటికీ నాటి రాజ్యాంగ నిర్మాతలకు, ఇందులో కీలక భూమిక పోషించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి కి జోహార్లు తెలియజేస్తున్నాము. మన భారతదేశానికి స్వాతంత్రం రావాలని, పరపీడన పోవాలని, భారతీయులందరూ అన్నదమ్ముల్లా శాంతి, సౌభాగ్యాలతో అన్ని వర్గాల ప్రజలకు విద్య, వైద్యము, ఉపాధి, ఆర్థిక సావలంబన లభించాలని నాటి స్వాతంత్ర సమరయోధులు కోరుకున్న, కలలుగన్న పరిస్థితులకు భిన్నంగా నేడు




తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ప్రైవేటీకరణ వల్ల భారతదేశ సంపద పెద్దపెద్ద పెట్టుబడిదారుల సొంతమవు తుందని ఈ విధానం వల్ల నేడు ప్రభుత్వ రంగ సేవా రంగాలు కనుమరుగవుతున్నాయని, భారతదేశ సంపదను సంస్థలను అమ్మి వేయడం వల్ల ప్రభుత్వ ఆదరణ తగ్గిపోతుందని దీనివల్ల పేదరికం పెరిగిపోతుందని, విద్య, వైద్యం, ఉపాధి పేదలకు అందడం లేదని విద్యాలయాలకు ప్రభుత్వాలు సరిపోను నిధులను కేటాయించక పోవడం జరుగుతుందని ఈ విధానం మారాలని నాణ్యమైన ఉచిత విద్య కు, వైద్యానికి మన ప్రభుత్వాలు ప్రాధాన్యత చూపాలని కోరుకుంటున్నాను. మన పాఠశాల విద్యార్థిని విద్యార్థులు మంచి అలవాట్లను, క్రమశిక్షణను అలవర్చుకొని మెదలలని మన పాఠశాలకు మరియు మీకు విద్యా బోధన అందిస్తున్న గురువులకు, మిమ్ములను కన్నా తల్లిదండ్రులకు, మన గ్రామానికి మంచి పేరు తేవాలని ఆశిస్తున్నాను. మన పాఠశాల అభివృద్ధికి విద్యార్థులకు ప్రస్తుతం ఉన్న పరిస్థితులను మెరుగుపరచాలనే మంచి ఆలోచనతో సహాయ సహకారాలు అందిస్తున్న వారికీ ధన్యవాదములు తెలియజేస్తూ స్వాతంత్ర సమరయోధులు,తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ కొంగరి నారాయణ స్మారకార్థం మన పాఠశాలలోని 21 మంది తల్లి, తండ్రిని కోల్పోయిన పిల్లలకు తెల్ల స్కూలు యూనిఫామ్ లను అందిస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తూ అందరికీ మరోసారి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ

## ముస్త్యాల గ్రామంలో ఘనంగా.. 76వ,గణతంత్ర దినోత్సవ వేడుకలు..



**చేర్యాల ప్రజా స్వేచ్ఛ**



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎలికట్టె శ్రీనివాస్ గౌడ్ గారు జాతీయ జెండాను ఎగురవేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పార్టీ సీనియర్ నాయకులు, మంతపూరి మల్లయ్య, మిల్లాపురం అంజయ్య, కేశిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, కేసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,గౌరవ సలహా దారులు బూరుగు నాగయ్య, ఎలికట్టె నర్సింలు గౌడ్, పెడుతల ఎల్లం, మొగుళ్ల శ్రీను, గ్రామ ప్రధాన కార్యదర్శి యెల్లు శ్రీనివాస్ రెడ్డి, సహాయ కార్యదర్శి అజారుద్దీన్, కోశాధికారి కొంగరి రవీందర్, సోషల్ మీడియా కన్వీనర్ మేడిపల్లి చందు, NSUI మండలాధ్యక్షులు బండారి సతీష్, గ్రామ యూత్ కమిటీ అధ్యక్షులు బొలుగం చందు, యూత్ సీనియర్ నాయకులు కొట్టూరు రమేష్, మర్మాముల కిషన్, బంగారు విజయ్, గోల్డ్ రమేష్ చారి, బైకని శ్రీనివాస్, చిమ్మ రవి,దొమ్మాట మురళి, యూత్ కమిటీ సభ్యులు సి. హెచ్. వేణు,బి. అరవింద్,డి.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ముువ్వన్నెల జెండా తో మురిసిన యాదవ సంఘం

జాతీయ పతాకాన్ని ఎగరేసిన యాదవ సంఘం అధ్యక్షులు మంటిపల్లి వెంకన్న యాదవ్

**ప్రజా స్వేచ్ఛ ఆత్మకూర్ ఎం మండలం ప్రతినిధి మేడి శ్రీనివాస్**

ఆత్మకూర్(ఎం) జనవరి 26 పల్లెర్ల గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.యాదవ సంఘం అధ్యక్షులు మంటిపల్లి వెంకన్న యాదవ్ జాతీయ పతాకాన్ని ఎగరేశారు.ఉపాధ్యక్షులు బండి ఐలయ్య యాదవ్ కార్యదర్శి కన్నెబోయిన మహేష్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి వారి ఆశయాలు గుర్తుచేశారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేసిన కన్నెబోయిన నర్సింహా యాదవ్ రవికుమార్ యాదవ్ మల్లేష్ యాదవ్ మచ్చగిరి యాదవ్ కిరణ్ యాదవ్ యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణలో నాలుగు పథకాలు ప్రారంభం

**హైదరాబాద్, జనవరి 26: ప్రజా స్వేచ్ఛ**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన వెంటనే పేదలకు సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు సన్నాహకాలు చేస్తోంది. ఇప్పటికే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు, గృహ లక్ష్మీ (ఉచిత విద్యుత్), రూ.500 గ్యాస్ సిలిండర్‌తో పాటు ఆరోగ్యశ్రీ సాయాన్ని రూ.10 లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. త్వరలోనే మరో నాలుగు పథకాలను తీసుకువచ్చేందుకు రంగం సిద్ధం చేసింది తెలంగాణ సర్కార్. అందులో ప్రధానమైనవి కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకం. ఈ పథకాల అమలుకు ముహూర్తం కూడా ఫిక్స్ అయ్యింది.

ఇక ముఖ్యమైన నాలుగు పథకాల అమలు జరిగే తేదీ రానే వచ్చేసింది. నేడు (జనవరి 26) తెలంగాణ సర్కార్ ఆ పథకాలను ప్రారంభించేందుకు సర్వం సిద్ధం చేసింది. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాలను ప్రారంభించనున్నారు. ఇందుకోసం ఇప్పటికే గ్రామసభలు, సర్వేలు నిర్వహించిన సర్కార్.. అర్హులైన ప్రతీఒక్కరికీ పథకాలు అమలు జరిగేలా చర్యలు తీసుకుంది. అలాగే ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని ఇప్పటికే మంత్రులు స్పష్టం చేశారు.

విజయసాయి రాజకీయ సన్యాసంపై చంద్రబాబు ఏమన్నారంటే

**కొత్త రేషన్ కార్డులు**

తెలంగాణ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డులకు మోక్షం లభించింది. జనవరి 26న కొత్త రేషన్ కార్డులను అర్హులకు జారీ చేయనుంది సర్కార్. పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో కొత్త రేషన్ కార్డులను జారీ చేయనున్నారు. ఇందు కోసం ఈనెల 21 నుంచి 24 వరకు గ్రామ సభల్లో కొత్త రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది సర్కార్. దీంతో అనేక మంది కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీటితో పాటు పాత రేషన్ కార్డు మార్పులు, చేర్పులు కూడా చేయనున్నారు. దరఖాస్తులను పరిశీలించిన అనంతరం అర్హులైన అందరికీ ఆహార భద్రతా కార్డులను అందించనుంది సర్కార్.

**రైతు భరోసా**



ఈనెల 26 నుంచి తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు రైతు భరోసా అందించాలని సర్కార్ నిర్ణయించింది. సాగుకు అనుకూలమైన భూములకు మాత్రమే పెట్టబడి సాయం కింద ఏడాదికి ఒక్కో ఎకరానికి రూ.12 వేలు అందించనుంది. ఇందుకోసం ఈనెల 20 వరకు సర్వే నిర్వహించిన అధికారులు.. సాగుకు అనుకూలం కాని భూముల లిస్టును గ్రామ పంచాయతీల్లో ఉంచారు. ఈనెల 26న అంటే రేపు రైతు భరోసాకు అర్హులైన వారి ఖాతాల్లోకి డబ్బులు జమకానున్నాయి.

**-ఇందిరమ్మ ఆత్మీయ భరోసా**

రాష్ట్రంలో భూమి లేని రైతు కూలీలకు ఏడాదికి రెండు విడతల్లో రూ.12 వేలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్క గుంట కూడా భూమి లేని నిరుపేదలు ఈ పథకానికి అర్హులుగా ఉండనున్నారు. ఈ పథకం కూడా జనవరి 26 నుంచి మొదలు



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

కానుంది.

**ఇందిరమ్మ ఇళ్ల పథకం..**

నేడు గణతంత్ర దినోత్సవం (జనవరి 26) రోజు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించనుంది తెలంగాణ సర్కార్. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం మొత్తం 80.54 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల కోసం క్షేత్రస్థాయిలో సర్వేలు నిర్వహించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల కోసం 10.72 లక్షల దరఖాస్తులు రాగా.. ఇప్పటి వరకు 7.80 లక్షల దరఖాస్తుల ప్రక్రియ పూర్తయినట్లు తెలుస్తోంది. మిగిలిన దరఖాస్తుల పరిశీలనకు మరో వారం రోజు సమయం పట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల కోసం పలు విడతల్లో రూ.5 లక్షలు ఇవ్వనుంది

# ఆల్విన్ కాలనీ డివిజన్ లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ

-ఎమ్మెల్యేతో కలిసి కార్యక్రమాల్లో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి**

76వ గణతంత్ర దినోత్సవాన్ని నాయకులు వాడవాడల ఘనంగా నిర్వహించారు శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ 124 ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 2, కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద, మహంకాళి నగర్ చౌరస్తా, విజయ నగర్ కాలనీ లలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయడం జరిగింది. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు,మహిళా నాయకురాళ్లు,కాలనీ వెల్ ఫెయిర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దీనబంధు కాలనీలో ఘనంగా గణతంత్ర వేడుకలు

– త్రివర్ణ పతాకావిష్కరణ చేసిన కాలనీ అధ్యక్షులు ఎం.మహేందర్ నాయక్



**కూకట్ పల్లి, ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి:** గణతంత్ర దినోత్సవ వేడుకలను దీనబంధు కాలనీలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. సొసైటీ కార్యాలయం వద్ద అధ్యక్షులు ఎం.మహేందర్ నాయక్ కాలనీవాసులతో కలిసి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం మహేందర్ నాయక్ మాట్లాడుతూ, కులమతాలు, ప్రాంతాలనే వివక్ష లేకుండా అందరూ ఆత్మగౌరవంతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ కలిగిన దేశ రాజ్యాంగాన్ని రచించిన మహానేతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాజ్యాంగం మరింత పటిష్టంగా అమలయ్యే విధంగా ప్రతిపౌరుడు బాధ్యతగా కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలన్నారు. ప్రజలందరికీ ఆయన గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వెంకటయ్య, ఎల్లం నాయుడు, కోశాధికారి ఆవుల రాజు, మోహన్ రావు, వెంకటేశ్వరశెట్టి, సత్యనారాయణరెడ్డి, శ్రావణ్, వెంకటేష్, శివ, హుస్సేన్, సురేష్ పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా కమల సుధీర్ రెడ్డి



**ప్రజా స్వేచ్ఛ జనవరి 26 ఎల్ బి నగర్ నియోజకవర్గ ప్రతినిధి**

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గంలోని చైతన్యపూరి డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ కాలనీ అపోలో మెడికల్ అకాడమీ నందు జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ శ్రీమతి.కమల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మహేష్ యాదవ్,యువ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి,సీనియర్ నాయకులు,పార్టీ అభిమానులు,యువత తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లాలో గణతంత్ర




# దినోత్సవ వేడుకలు

**కాకినాడ జిల్లా కాకినాడ నగరం,ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి ( జనవరి 26)**

కాకినాడ జిల్లాలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం గణనీయంగా జరిగాయి జిల్లా కేంద్రం కాకినాడ జిల్లా పోలీస్ మైదానంలో ఏర్పాటు చేసిన గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ షర్మోసన్ సగిలి హాజరయ్యారు.ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు

# ముస్త్యాల ప్రజా పాలన సభలో ప్రభుత్వ తీరును ఎండగట్టిన కొంగరి వెంకట మావో

-అర్హులందరికీ పథకాలను వెంటనే అందే విధంగా అమలు చేయాలి....

-అందని ద్రాక్ష చందంగా ప్రభుత్వ పథకాలు...





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**ముస్త్యాల జనవరి 26ప్రజా స్వేచ్ఛ**

ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆయుష్మాన్ భరోసా భూమిలేని మహిళలకు 12 వేల రూపాయలు, ఇందిరమ్మ రైతు భరోసా పథకాల ను ప్రజలకు అందించకుండా ప్రజా పాలన పేరుతో గ్రామాలలో ప్రభుత్వ అధికారులు నిర్వహించే గ్రామ సభలు లబ్ధిదారులను నిరాశకు గురి చేస్తున్నాయని ఈ ప్రజా పాలన సభలతో కాలయాపన తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదని ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు అందని ద్రాక్షగా మారాయని ఈ పద్ధతి ప్రభుత్వం మానుకోవాలని వెంటనే లబ్ధిదారులకు పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో ప్రజా పాలన సభలో డిమాండ్ చేశారు. గురువారం రోజున ముస్త్యాల రైతు వేదిక లో గ్రామ కార్యదర్శి, ఎంపీడీవో, ఏపీవో, ఏ ఏ ఓ, రెవెన్యూ అధికారి హాజరై జరిపిన ప్రజా పాలన గ్రామసభలో ప్రభుత్వ పథకాల అమలుతీరు ను కొంగరి వెంకట మావో ప్రశ్నించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను మరోసారి ప్రచారం చేసుకోవడానికి తప్ప లబ్ధిదారులకు ఈ ప్రజా పాలన సభల ద్వారా ఏమాత్రం లబ్ధి జరిగింది లేదని అన్నారు. రైతు రుణమాఫీ విషయంలో 2018 నుండి 2023 లోపు రుణము పొందిన రైతులకే వర్తిస్తుందని నిబంధనలను సడలించి బ్యాంకులో లోను తీసుకున్న ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ వర్తింపచేయాలని ఇంకా అనేకమంది రుణమాఫీ అమలు కాక ముస్త్యాల గ్రామంలో ఎదురుచూస్తున్నారని, భూమిలేని నిరుపేద మహిళలకు సంవత్సరానికి 12000 రూపాయల చొప్పున లబ్ధి చేకూర్చే పథకానికి 2023 -24 సంవత్సరం లో ఉపాధి హామీ జాబు కార్డు ఉండి 20 రోజులు పనిచేసి ఉన్న మహిళలకే ఈ పథకం వర్తిస్తుందన్న నిబంధనలను తొలగించాలని భూమిలేని కుటుంబాలలోని మహిళలకు జాతీయ గ్రామీణ ఉపాధి కార్డు ప్రమేయం లేకుండా ఉపాధి కూలీ, ఇతర పనులు చేస్తున్న మహిళలందరికీ ఈ పథకాన్ని వర్తింపజేయాలని, ఇల్లు లేని కుటుంబాలకు పక్కా ఇంటి నిర్మాణం కోసం ఇంటి జాగా ఉన్న వారికే ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తామని కాలయాపన చేయడమే తప్ప లబ్ధిదారులకు అందించింది ఏమీలేదని, ఇంటి స్థలం లేని వారికోసం ఎలాంటి ఆలోచన చేయకపోవడం దుర్మార్గమని, ఇంటి స్థలాలు లేని వారికి ఇంటి స్థలాలను చూపించాలని నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు చేయించాలని, రైతులకు పెట్టుబడి సహాయం మూడున్నర ఎకరాల తరి, ఏడున్నర ఎకరాల ఖుషి ఉండి పంట పండించే భూములకే వర్తింప చేస్తుందని నిబంధనలను పెట్టి ఏ రైతుకు పెట్టుబడి సహాయం అందించకుండా దాటవేసే ధోరణితో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన తీరు స్పష్టమవుతున్నదని ఈ ప్రజా వ్యతిరేక విధానాలపై పథకాలను లబ్ధిదారులకు అందించడంలో కాలయాపన చేస్తూ నిజమైన లబ్ధిదారులను సైతం నిరుత్సాహానికి గురి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం ముస్త్యాల గ్రామ కార్యకర్తలు రేపాక కుమార్, గుండ్ర రవీందర్, ఎం డి ఎజాస్, కొంగరి కృష్ణమూర్తి, బ్రహ్మయ్య, చింత కింది డానియల్ తదితరులు పాల్గొన్నారు.

# నాగోల్ జైపూర్ కాలనీ లో ఘనంగా 76 వ గణతంత్ర వేడుకలు.





**ప్రజా స్వేచ్ఛ**

నాగోల్ జైపూర్ కాలనీ, విశ్వశాంతి సృష్టి సేవా ట్రస్ట్.అధ్యక్షుడు బద్దం రఘుపతి గౌడ్ గారు భారతదేశ చరిత్రలో జనవరి 26.1950వ సంవత్సరం భారతీయులందరం గుర్తుపెట్టుకోవాల్సిన అది ముఖ్యమైన రోజు 200 సంవత్సరాల పాటు బ్రిటిష్ వారి పాలనలో ఉన్నటువంటి మన దేశానికి ఆగస్టు 15.1947 రోజున మనకు స్వాతంత్రం వచ్చింది అయినప్పటికీ వారు మన దేశాన్ని పరిపాలన విధానాన్ని పూర్తిగా బ్రిటిష్ వారి రాజ్యాంగ ప్రకారం జరిగేది మన దేశం నుండి వెళ్లగొట్టిన తరువాత మన దేశాన్ని మనమే పరిపాలించుకోవడానికి ఒక రాజ్యాంగాన్ని తయారు చేసుకోవాల్సి వచ్చింది అలా 1950 జనవరి 26 న రాజ్యాంగం నిర్మించబడి డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ గారు మొట్టమొదటి రాష్ట్రపతిగా భారతదేశం పూర్తి గణతంత్ర దేశం అయ్యింది ఆ రోజు నుంచి భారతదేశం పూర్తి ప్రజా ప్రభుత్వంగా రూపుదిద్దుకుంది ప్రజలే ప్రభుత్వము ప్రభుత్వమే ప్రజలు అని ఈరోజు నుండి భారత రాజ్యాంగాన్ని రూపొందించడానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన ముసాయిదా కమిటీని ఏర్పాటు చేశారు దీని రెండు సంవత్సరాల 11 నెలలు 18 రోజులు సమయం పట్టింది రాజ్యాంగాన్ని ఇంగ్లీషు హిందీ భాషలలో తయారుచేసి 1950 జనవరి 24న సంతకాలు చేసి ఖరారు చేశారు ఇలా తయారైన రాజ్యాంగం 1950 జనవరి 26 అమల్లోకి వచ్చిన ఈ రోజునే గణతంత్ర దినోత్సవం గా దేశమంతట



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ప్రజలు ఎంతో సంతోషంతో జాతీయ పతాకాన్ని ఎగురవేసి సంబరాలు జరుపుకుంటున్నారు మన దేశం లో ఇంత స్వేచ్ఛగా ధైర్యంగా మనం బ్రతకడానికి మన దేశ సైనికులు మన దేశ స్వతంత్ర పోరాట వీరులు ముఖ్య కారణం మనకు ఇంతటి స్వేచ్ఛను స్వాతంత్రాన్ని మరియు హక్కులను కల్పించిన ప్రతి ఒక్క అమరవీరులకు స్మరించుకుంటూ పెద్దలందరికీ నా యొక్క హృదయపూర్వక నమస్కారాలు తెలియజేశారు నా తరపున నాకు తోచిన సహాయం ప్రజలకు చేస్తానని చదువు లేని వారికి వృద్ధులకు సహాయం చేస్తానని వారి జీవనాన్ని ఒక క్రమ పద్ధతిలో మంచి జీవితం గడపడానికి నేను సహాయం చేయాలనుకుంటున్నాను తోచిన కాడికి సహాయం చేస్తానని ప్రతి వ్యక్తి కూడా దేశానికి తన వంతు సహాయం చేయాలని దేశం నాకేమిచ్చింది అని అనుకోకుండా మనం కూడా దేశానికి కొంత సహాయం చేయడం మన కర్తవ్యం అని నా కుటుంబ సభ్యులు నేను నాకు తోచినటువంటి ఎటువంటి అయినా ఆర్థికపరమైన ఆరోగ్యపరమైన సేవల కోసం సామాజికపరమైన సేవలు కోసం సహాయ సహకారాలు అందిస్తానని మాటిస్తున్నానని నేను మా కుటుంబం తరపున మా ట్రస్టు తరుపున తెలుపుతున్నాను విశ్వశాంతి సృష్టి చైర్మన్ బద్దం రఘుపతి గౌడ్ వైస్ చైర్మన్ సంతోష్ గౌడ్ ముఖ్య అతిథులు రిటైర్డ్ జడ్జి తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి కాంగ్రెస్ అధికార ప్రజాప్రతినిధి గారు తరిగొప్పుల అమరేందర్ ప్రజాపతి టిపిసిసి లీగల్ సేల్ హ్యూమన్ రైట్స్ ఆర్టిఐ డిపార్ట్మెంట్ స్టేట్ కన్వీనర్ గారు రవిరాజు బ్రదర్స్, విశాల్ గౌడ్ నీలా ఆదర్శ్ గౌడ్ చెరుకు వినయ్ గౌడ్ శంకర్ గౌడ్ వెంకటేష్ గౌడ్ రాము రమేష్ గౌడ్ కుమార్ గౌడ్ ఈశ్వరయ్య నవీన్ జగన్ రాము మధు శివ అరుణ్ బబ్లు చింటూ చిన్న నాగరాజు వంశీ శ్రీధర్ ఈశ్వర్ కిరణ్ తిలక్ మరియు వనం రమేష్ గారు చంద్రకళ శ్యాంసుందర్ రవి దాస్ ఎండి ఖాన్ హరికృష్ణ సత్తయ్య శివ యాదగిరి రిటైర్డ్ హెడ్మాస్టర్ రామ్ రెడ్డి గారు మహమ్మద్ గౌస్ గారు ఈ గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు

# బిజినెస్

## కేంద్రం బంపరాఫర్..

**ఆ వెహికల్ స్క్రాపింగ్ చేస్తే మోటార్ వెహికల్ టాక్స్ సగం మాఫీ.. !**



అధిక కాలుష్యం వెలువరించే వాహనాలను వదిలించుకునేందుకు కేంద్ర రవాణాశాఖ ఆకర్షణీయ రాయితీలు ప్రతిపాదిస్తోంది. బీఎస్-2 సహా పాత కాలుష్య నియంత్రణ ప్రమాణాలతో తయారైన వాహనాలను స్క్రాప్‌కు పంపి కొత్త వాహనాలు కొనుగోలు చేసే వారికి వన్ టైం టాక్స్ మీద డబుల్ రిబేట్ కల్పిస్తామని ప్రతిపాదించింది. గరిష్టంగా 50 శాతం రాయితీ కల్పిస్తానమి తెలిపింది. ప్రస్తుత నిబంధనల ప్రకారం పాత వాహనాలను స్క్రాపేజ్ కింద తొలగించి కొత్త వాహనాలు కొనుగోలు చేస్తే మోటార్ వెహికల్ టాక్స్ మీద 25 శాతం డిస్కౌంట్ ఆఫర్ చేస్తోంది. అదీ కూడా వాణిజ్య వాహనాలకు 15 శాతం రాయితీ మాత్రమే కల్పిస్తోంది. పాత వాహనాలను స్క్రాప్ కింద తొలగించే వారికి 50 శాతం వరకూ మోటార్ వెహికల్ టాక్స్‌లో రాయితీ కల్పించాలని ప్రతిపాదిస్తూ కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ ముసాయిదా నోటిఫికేషన్ జారీ చేసింది. బీఎస్-1 ప్రమాణాలతో తయారైన వాహనాలకు కూడా ఈ రాయితీ వర్తిస్తుంది. కమర్షియల్, వ్యక్తిగత వాహనాలకూ ఇదే రాయితీ అమలు చేస్తామని కేంద్ర రవాణాశాఖ తెలిపింది. 2000లో బీఎస్-1, 2002 నుంచి బీఎస్-2 ప్రమాణాలు అమల్లోకి వచ్చాయి. స్వచ్ఛంద వాహన ఆధునీకరణ కార్యక్రమం లేదా వెహికల్ స్క్రాపింగ్ పాలసీని కేంద్ర రవాణాశాఖ ప్రారంభించింది. దీని కింద దేశవ్యాప్తంగా రిజిస్టర్డ్ వెహికల్ స్క్రాపింగ్ ఫెసిలిటీస్ (ఆర్‌వీఎస్ఎఫ్), ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్స్ (ఏటీఎస్) ఏర్పాటు చేస్తోంది. 17 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఆర్‌వీఎస్ఎఫ్, 12రాష్ట్రాల్లో ఏటీఎస్ వసతులు అందుబాటులో ఉన్నాయి.

## 27 నుంచి స్కోడా కైలాక్ డెలివరీ ప్రారంభం.. ఇవీ స్పెషిఫికేషన్స్.!

స్కోడా స్కైలాక్ రూ.7.89 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభమై స్కోడా కైలాక్ ఫ్రిస్టేజ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ రూ.14.40 లక్షల (ఎక్స్ షోరూమ్) వరకూ పలుకుతుంది. మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ కైలాక్ ప్రిస్టేజ్ రూ.13.35 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలకుతుంది. సిగ్నేచర్ మాన్యువల్ వేరియంట్ రూ.9.59 లక్షలు (ఎక్స్ షోరూమ్), సిగ్నేచర్ ం మాన్యువల్ వేరియంట్ రూ. 11.40 లక్షలు (ఎక్స్ షోరూమ్), సిగ్నేచర్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ వేరియంట్ రూ.10.59 లక్షలు (ఎక్స్ షోరూమ్), సిగ్నేచర్ం ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ వేరియంట్ రూ.12.40 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది. స్కోడా కైలాక్ కారు బుల్లి ఎస్‌యూవీ కారు కానున్నది. ఇది మారుతి సుజుకి బ్రెజా, టాటా నెక్సాన్, కియా సోనెట్, హ్యుండాయ్ వెన్యూ వంటి కార్లతో పోటీ పడుతుంది. స్ప్లిట్ హెడ్ ల్యాంప్స్, బాక్సీ ప్రొఫైల్, షార్ట్ ఓవర్‌హ్యాంగ్స్‌తో మోడర్న్ సాలిడ్ డిజైన్‌తో వస్తోంది. బట్టర్‌ఫ్లై గ్రిల్లె, టాప్ ట్రిమ్స్‌లో 17- అంగుళాల అల్లాయ్ వీల్స్, ఎల్ఈడీ డీఆర్ఎల్స్, హెడ్ ల్యాంప్స్



ప్రామాణికంగా ఉంటాయి స్కోడా కైలాక్ కారు డిజిటల్ క్లస్టర్, 10.1అంగుళాల సెంట్రల్ టచ్ స్క్రీన్ ఇన్‌ఫోటైన్‌మెంట్, వైర్ లెస్ ఆపిల్ కార్ ప్లే, ఆండ్రాయిడ్ ఆటో వంటి ఫీచర్లు ఉంటాయి. ఎంట్రీ లెవల్ వర్షన్లలో 5-అంగుళాల టచ్‌స్క్రీన్, సెమీ డిజిటల్ క్లస్టర్ ఉంటుంది. సిక్స్‌వే ఎలక్ట్రిక్ సీట్స్ విత్ వెంటిలేసన్ ఫర్ ది ఫ్రంట్ రో, వేరియంట్లను బట్టి సింగిల్ అండ్ ద్యుయల్ టోన్ ఆప్షన్లతో క్యాబిన్ ఉంటుంది. క్లాసిక్, సిగ్నేచర్, సిగ్నేచర్ ం వేరియంట్లలో వేర్వేరు ఫ్యాబ్రిక్ అప్‌హోల్‌స్టరీ, టాప్ స్పెక్ ప్రిస్టీజ్ ట్రిమ్‌లో లెథరట్టే సీట్లు, అదనంగా వేరియంట్ల ఆధారంగా ఎలక్ట్రిక్ సన్‌రూఫ్ వస్తుంది. స్కోడా కైలాక్ కారు 1.0 లీటర్ల పెట్రోల్ ఇంజిన్‌తో వస్తోంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 114 బీహెచ్‌పీ విద్యుత్, 178 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. హయ్యర్ ఎండ్ వేరియంట్లలో సిక్స్ స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ లేదా సిక్స్ స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ ఆప్షన్లలో లభిస్తుంది. బేసిక్ క్లాసిక్ వేరియంట్ స్కోడా కైలాక్ కారు మాన్యువల్ ట్రాన్స్‌మిషన్‌లోనే లభిస్తుంది. 25కి పైగా యాక్టివ్ అండ్ పాసివ్ సేఫ్టీ ఫీచర్లు, సిక్స్ ఎయిర్ బ్యాగ్స్, మల్టీ కొల్లిషన్ బ్రేక్, రోల్ ఓవర్ ప్రొటెక్షన్, ఎలక్ట్రానిక్ డిఫరెన్షియల్ లాక్, యాంటీ లాక్ బ్రేక్స్ విత్ ఈబీడీ, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్ తదితర ఫీచర్లు ఉంటాయి.

## సూచీలకు బడ్జెటే దిక్సూచి

దేశీయ స్టాక్ మార్కెట్లు రివర్స్‌గేర్‌లోనే నడుస్తున్నాయి. గత వారంలోనూ నిరాశపర్చాయి. ఇన్వెస్టర్లు అమ్మకాల ఒత్తిడిలో ఉండిపోతున్నారు. ఈ క్రమంలోనే అంతకుముందు వారం ముగింపుతో చూస్తే గత వారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 428.87 పాయింట్లు లేదా 0.55 శాతం దిగజారి 76,190.46 వద్ద స్థిరపడింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 111 పాయింట్లు లేదా 0.47 శాతం క్షీణించి 23,092.20 దగ్గర ఆగింది. అయితే ఈ వారం బడ్జెట్ అంచనాలు, నిర్ణయాలు.. మార్కెట్లకు దిక్సూచిగా ఉండనున్నాయి. వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కొత్త బడ్జెట్‌ను ప్రవేశపెట్టబోతున్నారు. ఇది శనివారమైనప్పటికీ స్టాక్




మార్కెట్లలో ట్రేడింగ్ జరుగనున్నది. సాధారణంగా శని, ఆదివారాలు స్టాక్ మార్కెట్లకు సెలవు అన్న విషయం తెలిసిందే. దీంతో బడ్జెట్‌ను ఇన్వెస్టర్లు మెచ్చితే సూచీలు పైకి, లేకుంటే కిందికి అనుకోవచ్చు. ప్రధానంగా ఆయా రంగాల షేర్లను పన్నులు, ప్రోత్సాహకాలు నడిపిస్తాయని చెప్పవచ్చు. ఆదాయ పన్నుల్లో ఊరట లభిస్తే ఆటో, రియల్టీ, బ్యాంకింగ్ షేర్లకు ఊతమిచ్చినట్టే. అలాకాకున్నా ఇవే ముందుగా ప్రభావితం కావచ్చు. ఇక డాలర్‌తో పోల్చితే ఇంకా ఆమోదయోగ్యం కాని స్థాయిల్లోనే కొట్టుమిట్టాడుతున్న రూపాయి మారకం విలువ.. మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీస్తున్నది. గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, విదేశీ మదుపరుల పెట్టుబడులు, ముడి చమురు ధరలు, అంతర్జాతీయ పరిణామాలూ కీలకమే. కాగా, అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 22,700 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 22,500 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 23,300-23,500 స్థాయికి వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.

# స్పోర్ట్స్

## మహిళల అండర్-19 వరల్డ్‌కప్‌లో భారత్ జోరు.. బంగ్లాపై ఘన విజయం

హిళల అండర్-19 టీ20 ప్రపంచకప్ లో డిఫెండింగ్ ఛాంపియన్ అయిన భారత్ జోరు కొనసాగుతోంది. భారత యువ మహిళలు వరుస విజయాల పరంపర కొనసాగిస్తున్నారు. ఇప్పటికే వరుసగా మూడు మ్యాచ్‌లలో గెలిచిన భారత్.. ఆదివారం సూపర్ సిక్స్ గ్రూప్-1లో బంగ్లాదేశ్ తో జరిగిన మ్యాచ్‌లో ఘన విజయాన్ని నమోదు చేసింది. ప్రత్యర్థి బంగ్లాను 8 వికెట్ల తేడాతో మట్టి కరిపించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ జట్టును భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 64 పరుగుల వద్ద కట్టడి చేసింది. బంగ్లా బ్యాటర్‌లలో సుమైయా అక్తర్ మినహా ఎవరూ పెద్దగా రాణించలేకపోయారు. ఆ తర్వాత స్వల్ప లక్ష్య ఛేదన కోసం బ్యాటింగ్‌కు దిగిన ఇండియా కేవలం 7.1 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి విజయాన్ని అందుకుంది. తెలుగమ్మాయి గొంగడి త్రిష 31 బంతులను ఎదుర్కొని 8 ఫోర్లతో 40 పరుగులు రాబట్టి భారత్ విజయంలో




కీలకపాత్ర పోషించింది. జట్టు విజయానికి చేరువైన దశలో త్రిష ఔటయ్యింది. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన నిక్కీ ప్రసాద్ (5 నాటౌట్) విన్నింగ్ షాట్ కొట్టింది. భారత్ తదుపరి మ్యాచ్‌లో స్కాట్లాండ్‌తో తలపడనుంది. బంగ్లా బ్యాటర్‌లలో సుమైయా అక్తర్ (21 నాటౌట్) మాత్రమే టాప్ స్కోరర్‌గా నిలిచింది. భారత బౌలర్లలో వైష్ణవీ శర్మ 3 వికెట్లు, షబ్నమ్, జోషిత, త్రిష తలా ఒక వికెట్ పడగొట్టారు.


## రంజీల్లో ఎంట్రీ ఇవ్వనున్న విరాట్ కోహ్లీ.. అభిమానులకు బంపర్ ఆఫర్ ఇచ్చిన డీడీసీఏ..!

టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ త్వరలో చాలా సంవత్సరాల తర్వాత మళ్లీ రంజీల్లో ఆడనున్నాడు. వరుస పరాజయాల తర్వాత బీసీసీఐ ప్రతి క్రికెటర్ దేశవాళీ క్రికెట్ ఆడాల్సిందేనని స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే కెప్టెన్ రోహిత్‌తో పాటు మరికొందరు ప్లేయర్స్ రంజీల్లో పాల్గొంటున్నారు. త్వరలోనే ఢిల్లీ జట్టు రైల్వేస్‌తో చివరి మ్యాచ్ ఆడనున్నది. ఈ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ బరిలోకి దిగనున్నాడు. దాదాపు 13 సంవత్సరాల తర్వాత విరాట్ దేశవాళీ క్రికెట్ ఆడనున్నారు. చివరిసారిగా నవంబర్ 2012లో ఘజియాబాద్‌లో ఉత్తరప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్ ఆడాడువిరాట్ డొమెస్టిక్ క్రికెట్ ఆడనున్న నేపథ్యంలో ఢిల్లీ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నది. స్టేడియం వద్ద భారీగా భద్రతను పెంచడంతో పాటు స్టేడియంలో దాదాపు 10వేల మంది ప్రేక్షకులకు ఆతిథ్యం ఇవ్వబోతున్నది. ఈ మేరకు డీడీసీఏ



ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నది. నార్త్ ఎండ్, ఓల్డ్ క్లబ్ హౌస్‌ను అభిమానుల కోసం తెరవనున్నది. అదనపు సీటింగ్ ఏర్పాట్లు అవసరమైతే, మిగిలిన స్టాండ్స్‌ను గ్రౌండ్ ఫ్లోర్‌లో ఏర్పాటు చేస్తామని సంబంధిత వర్గాలు తెలిపాయి. అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా రైల్వేస్ జట్టును ఢిల్లీ ఢీకొట్టనున్నది. తొలి మ్యాచ్‌లో ఘోర ఓటమి పాలైన ఢిల్లీ.. ప్రస్తుతం విరాట్ కోహ్లీపైనే ఆశలు పెట్టుకున్నది. తొలి మ్యాచ్‌లో కెప్టెన్ ఆయుష్ బడోని ఒక్కడే పర్వాలేదనిపించాడు. రిషబ్ పంత్ విఫలమయ్యాడు. తాజాగా విరాట్ కోసం జట్టుతో పాటు అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ మ్యాచ్‌ను అభిమానులు ఉచితంగా వీక్షించేలా చర్యలు తీసుకుంటున్నది. మ్యాచ్ టికెట్లను విక్రయించడం లేదని డీడీసీఏ ప్రకటించింది. జనవరి 30న మ్యాచ్ జరుగనున్నది. ఆస్ట్రేలియా పర్యటనలో చివరిదైన సిడ్నీ టెస్టులో మెడనొప్పితో విరాట్ మైదానం వీడిన విసయం తెలిసిందే. తాజాగా రైల్వేస్‌తో జరిగే మ్యాచ్‌కు అందుబాటులో ఉంటానని డీడీసీఏకు ఇప్పటికే సమాచారం ఇచ్చాడు. చాలా ఏళ్ల తర్వాత విరాట్ రంజీల్లో ఢిల్లీ తరపున బరిలోకి దిగుతుండడంతో.. మ్యాచ్ కోసం అభిమానులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు. బ్యాట్‌తో పరుగుల వరద పారించి.. మళ్లీ ఫామ్‌లోకి తిరిగి వస్తాడని ఆశిస్తున్నారు.

## ఆస్ట్రేలియన్ ఓపెన్ విన్నర్ మళ్లీ సిన్నరే. ఫైనల్లో చిత్తుగా ఓడిన అలెగ్జాండర్




ఆస్ట్రేలియన్ ఓపెన్ మెన్స్ సింగిల్స్ టైటిల్ ను మళ్లీ వరల్డ్ నెంబర్ 1 ఆటగాడు జెన్నిక్ సిన్నరే దక్కించుకున్నాడు. ఆదివారం జరిగిన ఆస్ట్రేలియన్ ఓపెన్ - 2025 మెన్స్ సింగిల్స్ ఫైనల్‌లో ఇటలీ టెన్నిస్ దిగ్గజం సిన్నర్ జర్మనీ ఆటగాడు అలెగ్జాండర్ జ్వరెవ్ ను చిత్తుగా ఓడించాడు. జ్వెరెవ్ 6-3, 7-6 (7-4), 6-3 తేడాతో ఓటమి పాలయ్యాడు. ఈ ఇద్దరి మధ్య ఫైనల్ పోరు 2.42 గంటలపాటు ఆసక్తికరంగా సాగింది.టోర్నీ ప్రారంభం నుంచి జోరు కనబర్చిన సిన్నర్.. ఫైనల్లోనూ అదే జోరు కొనసాగించాడు. రెండో సెట్‌లో మినహా సిన్నర్‌కు ఏ దశలోనూ జ్వెరెవ్ సరైన పోటీ ఇవ్వలేకపోయాడు. దాంతో సిన్నర్ మూడు సెట్లలోనే మ్యాచ్‌ను సొంతం చేసుకున్నాడు. సిన్నర్‌కు ఇది మూడో గ్రాండ్‌స్లామ్ టైటిల్. గత ఏడాది ఆస్ట్రేలియన్ ఓపెన్‌తోపాటు యూఎస్ ఓపెన్ టైటిల్‌ను కూడా సిన్నర్ తన ఖాతాలో వేసుకున్నాడు. ఈసారి కూడా ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్ దక్కడంతో మొత్తం టైటిళ్ల సంఖ్య 3కు చేరింది. ఇదిలావుంటే ఈసారైనా ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్ నెగ్గి తొలి గ్రాండ్ స్లామ్ టైటిల్‌ను తన ఖాతాలో వేసుకోవాలని భావించిన జ్వెరెవ్ ఆశలు ఆశలుగానే మిగిలిపోయాయి. 2020లో యూఎస్ ఓపెన్‌లో, గత ఏడాది ఫ్రెంచ్ ఓపెన్‌లో కూడా సిన్నర్ ఫైనల్‌కు చేరాడు. కానీ, టైటిల్ నెగ్గడంలో విఫలమయ్యాడు. మొత్తం మూడు సార్లు ఫైనల్లోకి అడుగుపెట్టినా గ్రాండ్ స్లామ్ టైటిల్ కల మాత్రం జ్వెరెవ్‌కు అందని ద్రాక్షగానే మిగిలింది.





# మనదే ఇదంతా..
# రవితేజ 'మాస్ జాతర' గ్లింప్స్ రిలీజ్

మాస్ మహరాజా రవితేజ హీరోగా భాను భోగవరపు దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'మాస్ జాతర'. 'మనదే ఇదంతా' ట్యాగ్‌లైన్. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. శ్రీలీల కథానాయికగా కనిపించనున్న ఈ చిత్రం మే 9న థియేటర్‌లలో సందడి చేయనుంది. నేడు రవితేజ పుట్టినరోజు. ఈ సందర్భంగా ఆయనకు చిత్రబృందం శుభాకాంక్షలు తెలుపుతూ.. 'మాస్ జాతర' అంటూ గ్లింప్స్ రిలీజ్ చేశారు.టైటిల్‌కు తగినట్లుగానే మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఉంది ఈ గ్లింప్స్. చాలా రోజుల తర్వాత పాత రవితేజ కనిపించబోతున్నాడని.. రవితేజ అభిమానులు కోరుకునే అన్ని అంశాలుంటాయని చిత్రబృందం తెలిపింది. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతాన్నందిస్తున్నారు.




# హైప్ పెంచేస్తున్న సుధీర్ బాబు
# సూపర్ న్యాచురల్ థ్రిల్లర్ జటాధర లుక్

టాలీవుడ్ యాక్టర్ నవ దళపతి సుధీర్ బాబు నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ జటాధర . తెలుగు, హిందీ బైలింగ్యువల్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రం ప్రీ ప్రొడక్షన్ దశలో ఉంది. రిపబ్లిక్ డే సందర్భంగా వెంకట్ కల్యాణ్ కథనందిస్తూ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన పోస్టర్‌ను షేర్ చేశారు. పాపులర్ జీ స్టూడియోస్ ఈ ప్రాజెక్టులో భాగస్వామ్యం కానుంది. యాక్షన్‌తో నిండిన, ఉత్కంఠభరితమైన సన్నివేశాలతో సాగే జటాధార మీ మనసును కదిలించబోతుంది. షూటింగ్ ఫిబ్రవరిలో ప్రారంభమవుతుంది. అంటూ రిపబ్లిక్ డే సందర్భంగా అప్‌డేట్ అందించారు మేకర్స్. అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించే నిర్మాణ విలువలతో సినిమా ఉండబోతున్నట్టు తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. సూపర్ న్యాచురల్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ సినిమా షూటింగ్ త్వరలోనే మొదలు కానుంది. ఈ చిత్రాన్ని శివన్ నారంగ్, ప్రేర్నా అరోరా, నిఖిల్ నందా, ఉజ్వల్ ఆనంద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. గతేడాది హరోం హర, మా నాన్న సూపర్ హీరో సినిమాలో ప్రేక్షకుల ముందుకొచ్చాడు సుధీర్ బాబు. ఈ సారి రూటు మార్చి సూపర్ న్యాచురల్ థ్రిల్లర్‌తో రాబోతుండటంతో ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెరిగిపోతుంది.



# హ్యాపీ రిపబ్లిక్ డే అంటూ అర్జున్ సర్కార్ సెల్యూట్..

### హిట్ 3 లుక్‌తో నాని థియేటర్లలోకి వచ్చే టైం ఫిక్స్

గతేడాది సరిపోదా శనివారం సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు నాని ఈ స్టార్ యాక్టర్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి హిట్ ఫ్రాంఛైజీ హిట్ 3 ఇప్పటికే శైలేష్ కొలను దర్శకత్వంలో వచ్చిన హిట్, హిట్-2 చిత్రాలు సూపర్ హిట్‌గా నిలిచాయి. ఇక హిట్ 3 కోసం అర్జున్ సర్కార్ డ్యూటీలో చేరిపోయాడు.. అంటూ మేకర్స్ నాని పాత్రపై స్నీక్ పీక్ అందిస్తూ గ్లింప్స్ విడుదల చేశారని తెలిసిందే.మంచు పర్వతాల మధ్య కారుతో దూసుకుపోతున్న హిట్ ఆఫీసర్‌ని ఇద్దరు పోలీస్ ఆఫీసర్లు ఛేజ్ చేస్తున్న సన్నివేశాలు హైప్ పెంచేస్తున్నాయి. భారతదేశం, భారతీయుల అమర స్ఫూర్తికి వందనం. హిట్ టీం తరపున గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. HIT 3 2025 మే 1న ప్రపంచవ్యాప్తంగా సినిమా థియేటర్లలోకి వస్తోందని తెలియజేస్తూ కొత్త లుక్ విడుదల చేశారు. నాని గన్ పట్టుకొని సెల్యూట్ చేస్తున్న పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రాన్ని వాల్‌పోస్టర్ సినిమా, నాని హోం బ్యానర్ యునానిమస్ ప్రొడక్షన్స్ పై ప్రశాంతి త్రిపురనేని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే హిట్ ఆఫీసర్ అర్జున్ సర్కార్‌గా నాని సిగార్ తాగుతూ, రక్తపు చేతులతో కారు నడుపుతూ, మరోవైపు గొడ్డలితో స్టైలిష్‌గా కనిపిస్తూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాడు నాని. ఈ చిత్రానికి మిక్కీ జె మేయర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# అఖండ 2 నుంచి ప్రగ్యా జైస్వాల్ ఎందుకు తప్పుకుంది..?

అఖండ 2లోకి కొత్త హీరోయిన్ వచ్చింది.. ఆల్రెడీ ఉన్న హీరోయిన్ వెళ్లిపోయింది. దాంతో నందమూరి అభిమానుల్లోనే కాదు బయట కామన్ ఆడియన్స్‌లో కూడా అనుమానాలు మొదలయ్యాయి. బాలయ్య హీరోగా బోయపాటి శ్రీను తెరకెక్కిస్తున్న అఖండ 2 షూటింగ్ లో వేగంగా జరుగుతుంది. అక్కడే కొన్ని కీలకమైన సన్నివేశాలు చిత్రీకరిస్తున్నాడు దర్శకుడు బోయపాటి. ఇక మ్యాటర్ ఏంటంటే.. ఈ సినిమా నుంచి ప్రగ్యా జైస్వాల్ తప్పుకుంది. ఆమె స్థానంలోకి సంయుక్త మీనన్ వచ్చింది. ఈ మధ్యే బాలయ్యతో కలిసి ఓ గోల్డ్ యాడ్ చేసింది సంయుక్త. అలాగే ఆయనతో కలిసి ఓ షాపింగ్ మాల్ ఓపెనింగ్‌కు కూడా వచ్చింది.బహుశా ఆ పరిచయంతోనే అఖండ 2 హీరోయిన్ రేసులో సంయుక్త ముందుంది. అయితే సంయుక్త రావడం వరకు ఓకే కానీ బాలయ్యతో ఇప్పటికే రెండు సినిమాలు చేసిన ప్రగ్యా జైస్వాల్ ఈ సినిమా నుంచి తప్పుకోవడమే అందరికీ ఆశ్చర్యం కలిగిస్తుంది. ఇప్పటికే అఖండతో పాటు మొన్నొచ్చిన డాకు మహారాజ్‌లోనూ ప్రగ్యా నటించింది. బాలయ్యతో ఈమెది బ్లాక్‌బస్టర్ జోడీ కూడా. ఇంత రిలేషన్ ఉన్నా ఎందుకు సినిమా నుంచి తప్పుకుంది అనేది అర్థం కాని విషయం చాలా మందికి. అసలు ఈమె తప్పుకుందా లేదంటే తప్పించారా అనే అనుమానాలు కూడా ఉన్నాయి. అయితే తనకు తానుగా అఖండ 2 నుంచి ప్రగ్య బయటికి వచ్చిందని తెలుస్తుంది. సినిమాలో ఈమె 17 ఏళ్ళ అమ్మాయికి తల్లిగా నటించాల్సి ఉంది.. ఇలా చేస్తే తన ఇమేజ్ మారిపోతుందనే భయంతోనే ఈమె తప్పుకుందని తెలుస్తుంది. అఖండలో ఉన్న చిన్నపాప పెరిగి పెద్దైన తర్వాత ఆమెకు ఓ సమస్య వస్తే.. అప్పుడు మాటిచ్చి వెళ్లిపోయిన అఖండ మళ్లీ వెనక్కి వచ్చి ఆ సమస్యను ఎలా తీరుస్తాడు అనే కథతోనే అఖండ 2 వస్తుంది. అంత పెద్ద అమ్మాయికి అమ్మగా చేస్తే కెరీర్‌లో ఇబ్బందులు వస్తాయనే ప్రగ్యా ఈ సినిమా నుంచి తప్పుకుందని వార్తలొస్తున్నాయి. మరి ఆ 17 ఏళ్ళ అమ్మాయి తల్లిగా సంయుక్త మీనన్ ఎలా సెట్ అవుతుందో చూడాలిక.



# 'దళపతి 69' నుంచి విజయ్ సెకండ్ లుక్ రిలీజ్



తమిళ సూపర్ స్టార్ దళపతి విజయ్ మరికొన్ని రోజుల్లో సినిమాలు దూరమవుతున్న విషయం తెలిసిందే. గత ఏడాది రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన విజయ్ తమిళ వెట్రి కళగం అనే పార్టీని స్థాపించాడు. ఇక నుంచి తాను పూర్తిగా రాజకీయల్లోనే ఉంటానని.. ఇదే తన చివరి చిత్రం అంటూ దళపతి69 ప్రాజెక్ట్‌ను ప్రారంభించాడు. జన నాయగన్ (ప్రజల నాయకుడు) అనే టైటిల్‌తో వస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను కార్తీ (ఖాకీ) సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న హెచ్.వినోద్ దర్శకత్వం వహించబోతున్నాడు.రిపబ్లిక్ డే కానుకగా ఈరోజు ఉదయం చిత్రం నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు టైటిల్‌ను రివీల్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా మూవీ నుంచి విజయ్ సెకండ్ లుక్ పోస్టర్‌ను వదిలారు. కొరడా పట్టుకుని ఉన్న విజయ్ లుక్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందించనుండగా.. కన్నడ టాప్ బ్యానర్ కేవీఎన్ ప్రోడక్షన్ ఈ మూవీని నిర్మించనుంది. ప్రేమలు ఫేమ్ మమితా బైజు ఈ సినిమాలో కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమాను అక్టోబర్ 2025న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492